ప్రజాశక్తి

శుక్రవారం 13 సెప్టెంబర్ 2024

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

కమ్యూనిస్టు మేధావి ఏచూరికి

విశాఖతో విడదీయరాని అనుబంధం



- విశాఖలో సిపిఎం 21వ జాతీయ మహాసభకు 2015లో హాజరు
- ఇక్కడే జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక
- ఆలోచింపజేసే ప్రసంగాలకు పెట్టింది పేరు...
- ఆయన మృతితో పార్టీలకతీతంగా తీవ్ర దిగ్భ్రాంతి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

దేశంలో గొప్ప రాజనీతిజ్ఞుల్లో ఒకరు... కమ్యూనిస్టు మేధావి... సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఊపిరితిత్తుల వ్యాధితో గురువారం సాయంత్రం 4 గంటలకు తుది శ్వాస విడిచారు. ఏచూరికి విశాఖతో విడదీయరాని ఉద్యమ సంబంధం ఉండడంతో కమ్యూనిస్టు పార్టీలకు చెందిన నాయకులే గాకుండా ఇతర పార్టీల పెద్దలు సైతం ఆయన్ను స్మరించుకుంటూ 'గొప్ప నాయకుడ్ని ఈ దేశం కోల్పోయింది' అంటూ ఆవేదన చెందడం కనిపించింది. ముఖ్యంగా విశాఖపట్నం ప్రభుత్వ రంగ సంస్థలకు నిలయం కావడంతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఢిల్లీ స్థాయిలో పోరాడడంలోనూ, షిప్‌యార్డు, బిహెచ్‌పివి, డిసిఐల రక్షణ కోసం జరిగిన ఉద్యమాల సందర్భాంగా విశాఖకు అనేక పర్యాయాలు ఢిల్లీ నుంచి ఏచూరి వచ్చి ప్రజా ఉద్యమాలకు, కార్మికోద్యమాలకు అండగా భరోసా నిస్తూ పోరాటాల్లో పాల్గొనేవారు. 2021లో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేశాక పలుసార్లు విశాఖ కార్మిక సభల్లో ప్రసంగిస్తూ ఉద్యమాలకు అన్ని తరగతులనూ సమీకరించి పోరాటాలను ఎలా ముందుకు తీసుకెళ్లాలో అనేక సూచనలు, సలహాలు ఇచ్చి చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషించారు. 2023 సెప్టెంబర్‌లో స్టీల్‌ప్లాంట్ వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రధాన వక్తగా పాల్గొని దేశ రాజకీయాలను దిగజార్చుతూ, కార్మిక, రైతు ఉద్యమాలను అణగదొక్కాలని చూసే బిజెపి విధానాలపై కార్మికవర్గం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

2015లో విశాఖ మహాసభల్లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక

2015 ఏప్రిల్ 14-19 వరకూ విశాఖలో జరిగిన సిపిఎం పార్టీ 21 ఆలిండియా కాంగ్రెస్ (జాతీయ మహాసభల)కు సీతారాం ఏచూరి జాతీయ నాయకుడిగా విచ్చేశారు. ఈ సభల్లో ఆయన్ను రాష్ట్రాల నుంచి హాజరైన

మిగతా 2లో..

కెజిబివిల్లో టీచర్ల కొరత

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

పేద, అనాథ బాలికలకు ఆరు నుంచి ఇంటర్ వరకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాటుచేసిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కెజిబివి) ఇప్పుడు నిరాదరణకు గురవుతున్నాయి. పాఠాలు చెప్పాలిన ఉపాధ్యాయులు కొన్ని కెజిబివిల్లో లేరు. విద్యాలయాలు తెరిచి మూడు నెలలవుతున్నా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేయలేదు. గెస్ట్ ఫ్యాకల్టీని రెన్యూవల్ చేయలేదు. నాతవరం కెజిబివిలో గతేడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు గెస్ట్ టీచర్‌తో కాలం నెట్టుకొచ్చారు. ఈ ఏడాది ఇంతవరకు ఆ టీచర్‌ను రెన్యూవల్ చేయలేదు. దీంతో ఉన్న ఉపాధ్యాయులే తమ బోధనానుభవంతో పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. 9,10 తరగతులకు లెక్కలు సబ్జెక్టును ప్రిన్సిపల్ బోధిస్తుండగా, 6,8 తరగతుల పిల్లలకు ఫిజికల్ సైన్సు టీచర్ బోధిస్తున్నారు. మ్యాథ్స్ ఎంఎస్‌సి బిఇడి చేసిన కంప్యూటర్ ఆపరేటర్‌తో లెక్కలు చెప్పిస్తున్నారు. రావికమతంలో కెజిబివిలో రిసోర్స్ పర్సన్ తనకు వీలైనప్పుడు లెక్కలు చెబుతున్నారు. కెజిబివిల్లో బోధన, బోధనేతర సిబ్బంది సంపూర్ణంగా లేకపోవడంతో కొన్ని కెజిబివిల్లో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయి. జిల్లాలోని 24 మండలాల్లో 20 కెజిబివిలున్నాయి. ఇప్పటికీ బోధన సిబ్బందిని నియమించే ప్రక్రియ ప్రారంభించలేదంటే పేద పిల్లల విద్య పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టిచ్చినట్లు కనబడుతోంది.

జిల్లాలోని మునగపాక మండలం



పాటిపల్లి కెజిబివి

పాటిపల్లి కెజిబివిలో ఆరు నుంచి ఇంటర్ వరకు 280 మంది బాలికలు ఉండాల్సిన చోట 232 మంది వున్నారు. కొండకు ఆనుకొని ఊరుకు చివరన ఉన్న ఈ విద్యాలయానికి విద్యుత్ సరఫరా నిలిచిపోతే ప్రహరీకి రెండు వైపులా బయట వున్న చేతిబోర్లు నుంచి సిబ్బంది నీరు బకెట్లతో మోసుకొని తెస్తున్నారు. జనరేటర్ సౌకర్యంలేక విద్యుత్‌లేని సమయాల్లో విద్యార్థులు ఇబ్బందులుపడాల్సివస్తోంది. చేతిబోరు ఏర్పాటుచేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఏ ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్ పట్టించుకోలేదు.

ఇవీ ఖాళీలు

అచ్యుతాపురం కెజిబివిలో జువాలజీ(పిజిటి), చోడవరంలో ఎంఎల్‌టి, జిఎఫ్‌సి (పిజిటి), దేవరాపల్లిలో తెలుగు, నేచరల్ సైన్సు(సిఆర్‌టి), కె.కోటపాడులో ఫిజికల్ సైన్సు (సిఆర్‌టి), కశింకోటలో నేచరల్ సైన్సు (సిఆర్‌టి), ఒకేషనల్ ఇనస్ట్రక్టర్, మాకవరపాలెంలో నేచరల్ సైన్సు, సోషల్ స్టడీస్ (సిఆర్‌టి), ఒకేషనల్ ఇనస్ట్రక్టర్, నర్సీపట్నంలో

మిగతా 2లో..

స్టీల్‌ప్లాంటు రక్షణకు 15న చేపట్టే మహాధర్నాను జయప్రదం చేయండి

వార్త 4లో..

మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం చెల్లించాలి

వార్త 6లో..

ఫార్మా కంపెనీలో అదృశ్యమైన ఉద్యోగి మృతి

వార్త మెయిన్‌లో..

సరుకు రవాణాలో ఈస్ట్ కోస్ట్ రైల్వే రికార్డు

వార్త 2లో..

విశాఖను నెంబర్ 1 స్థానంలో నిలపాలి

దిశా సమావేశంలో ఎంపీ శ్రీ భరత్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సమ్మిళిత అభివృద్ధి విధానాలను అవలంభిస్తూ, యువత ఉపాధికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, విశాఖపట్టణం జిల్లాను దేశంలోనే నెంబర్ -1 స్థానంలో నిలబెట్టాలని, దీనికి ప్రజా ప్రతినిధులు, అధికారులు అవిరళ కృషిచేయాలని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. రాష్ట్ర పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాల తీరుతెన్నులు, సమస్యలు, ఎదురవుతున్న సవాళ్లు, అధికారుల సమన్వయం తదితర అంశాలపై గురువారం కలెక్టరేట్‌లో దిశా (డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కో-ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ, మానటరింగ్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సమీక్షించారు. 29 విభాగాల పరిధిలో కేంద్రం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, ప్రధానమంత్రి పసల్ బీమా యోజన, డిజిటల్ ఇండియా, నేషనల్ లైవ్ స్టాక్, గోకుల్ మిషన్, ప్రధాన మంత్రి మాతృవంద యోజన, నేషనల్ హెల్త్ మిషన్, జలజీవన్ మిషన్, పిఎం పోషణ్, ఖేలో ఇండియా, సంసద్ ఆదర్శ గ్రామ యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ప్రధాన

మిగతా 2లో..

ఫార్మా, సెజ్ కార్మికుల భద్రతకు 14 నుంచి సిపిఎం రక్షణ యాత్ర

ప్రజాశక్తి -అనకాపల్లి (అనకాపల్లి జిల్లా)

అనకాపల్లి జిల్లాలో వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస భద్రత కల్పించాలని కోరుతూ ఈ నెల 14 నుంచి 20 వరకు పాయకరావుపేట నుంచి అచ్చుతాపురం వరకు సిపిఎం ఆధ్వర్యాన చేపట్టే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, వివి.శ్రీనివాసరావు, గంటా శ్రీరామ్, అల్లు రాజు పిలుపునిచ్చారు. అనకాపల్లిలోని సిపిఎం కార్యాలయంలో గురువారం బైక్ ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లోకనాథం, కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఏ కంపెనీలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో, డ్యూటీలకు వెళ్ళిన తమ కుటుంబ సభ్యులు క్షేమంగా ఇంటికి వస్తారో? రారో తెలియని భయాందోళనలో కార్మికులు వారి కుటుంబాలు ఉన్నాయన్నారు. మన జిల్లాలో గత 25 సంవత్సరాల్లో జరిగిన పారిశ్రామిక ప్రమాదాలలో ఈ ఏడాది ఆగస్టు 21న



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి లోకనాథం తదితరులు

అచ్యుతాపురం వద్ద 'ఎసెన్షియా ఫార్మా'లో జరిగిన ప్రమాదం అతిపెద్దదన్నారు. ఎసెన్షియా ఫార్మా కంపెనీ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం, ప్రభుత్వాల అలసత్వానికి 17 మంది కార్మికుల నిండు ప్రాణాలు బలయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల వివిధ పరిశ్రమల్లో 120 ప్రమాదాలు జరిగి 140 మంది మరణిస్తే మన అనకాపల్లి జిల్లాలో 6 ఏళ్లలో 54 కంపెనీల్లో జరిగిన ప్రమాదాల్లో 62 మంది చనిపోగా, 92 మంది తీవ్ర గాయాలతో క్షతగాత్రులయ్యారని తెలిపారు. లెక్కకు రాని మరెన్నో ప్రమాదాలు ఉన్నాయన్నారు. ఎస్ఇజెడ్‌లలో కంపెనీలు భూములు, నీరు, కరెంట్ వంటి అనేక మౌలిక వసతులు, రుణాలు తదితర రాయితీలు ప్రభుత్వాల నుంచి ప్రజల సొమ్ముతో పొందుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంపెనీల వ్యాపారాల కోసం నిబంధనలను సరళతరం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) పేరుతో ఫ్యాక్టరీలను తనిఖీలు చేయకుండా అధికారులపై కేవలం ఆంక్షలు విధించడంతో

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

విశాఖతో ఏచూరికి విడదీయరాని అనుబంధం

సిపిఎం ప్రతినిధులు మహాసభల్లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశాఖపట్నం గీతం కాలేజీలో ఈ మహాసభలకు హాజరైన ప్రతినిధులందరికీ ముఖ్యంగా అతిథులకు అప్పటి గీతం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఎంవివిఎస్ మూర్తి ఆతిథ్యం ఇచ్చారు. గీతం కాలేజీకి చెందిన పలువురు ముఖ్యంగా అధ్యాపకులు, ఉన్నత స్థానాల్లో ఉన్నవారంతా నాటి ఫొటోలను ప్రజాశక్తికి షేర్ చేసుకుని ఘనంగా ఏచూరిని స్మరించుకున్నారు.

కెజిబివిల్లో టీచర్ల కొరత

జువాలజీ (పిజిటి), నాతవరంలో లెక్కలు (సిఆర్‌టి), రావికమతంలో లెక్కలు (సిఆర్‌టి), జువాలజి (పిజిటి), వి.మాడుగులలో ఫిజికల్ సైన్సు (సిఆర్‌టి), బోటనీ (పిజిటి) ఖాళీలున్నాయి. మునగపాక, ఎస్.రాయవరంలో కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ లేరు. కెజిబివిల్లో బోధన, బోధనేతర సిబ్బంది సమస్య ఉంది. త్వరలో గెస్ట్ ఫ్యాకల్టీని నియమిస్తామని విద్యాశాఖాధికారులు చెబుతున్నారు.

ఫార్మా, సెజ్ కార్మికుల భద్రతకు 14 నుంచి సిపిఎం రక్షణ యాత్ర

ఈ ప్రమాదాలు మరింత పెరగడానికి ప్రధాన కారణమయ్యాయని తెలిపారు. 2016లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కంప్యూటర్ ఆధారిత తనిఖీల విధానాన్ని అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం జిఒ 62 తీసుకొచ్చి రెగ్యులర్ తనిఖీలను అటకెక్కించిందని మండిపడ్డారు. ఈ జిఒను వెంటనే రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. కంపెనీలపై వేధింపులు ఉండకూడదనే పాలకులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, లేబర్ డిపార్డుమెంట్, ఫైర్, బాయిలర్ చెకింగ్ వ్యవస్థలు మొద్దునిద్రలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదకర ఫార్మా, కెమికల్ కంపెనీలలో తరచు తనిఖీలు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కోట్లాది రూపాయల లాభాలను ఆర్జిస్తూ కుబేరులౌతున్నారని, మందుల కంపెనీల యాజమాన్యాలు నూతన టెక్నాలజీ ఖర్చుకు వెనకాడి ప్రమాదాలను కొనితెస్తున్నారని ఆరోపించారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు హడావుడి చేయడం, తరువాత యాజమాన్యాల ఇష్టా రాజ్యానికి వదిలేయడం పరిపాటిగా మారిందన్నారు. అనేక కంపెనీలలో భద్రతా ప్రమాణాలపై యాజమాన్యాలు ఖర్చు తగ్గించుకోవడానికి నాసిరకం, కాలం చెల్లిన పరికరాలు, రియాక్టర్లు, పైపులు వాడడం, భవన నిర్మాణంలో డిజైన్ల లోపాలు వంటివి అనేక నివేదికల్లో బయటపడ్డాయని గుర్తు చేశారు. అర్హత, నైపుణ్యం గల కార్మికులతో పనులు చేయించకుండా తక్కువ జీతాలతో వలస కార్మికులతో పనిచేయించడం వంటి లోపాలే ప్రమాదాలు పెరగడానికి ఒక కారణంగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో పరిశ్రమల్లో కార్మికుల భద్రత, ప్రభుత్వాల పటిష్ట చర్యలకై సిపిఎం నిర్వహిస్తున్న యాత్రలో కార్మికులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విశాఖను నెంబర్ 1 స్థానంలో నిలపాలి

మంత్రి విశ్వకర్మ తదితర 66 కేంద్ర ప్రాయోజిత పథకాల తీరుతెన్నులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వాటి ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించాలని, పథకాల అమలు కోసం కేంద్రం నుంచి వస్తున్న నిధులను సమృద్ధిగా వినియోగించాలని, లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పి.గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, పంచకర్ల రమేష్‌బాబు పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తటంతో పాటు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలను, అధికారులు చేస్తున్న కృషిని వివరించారు. సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జివిఎంసిలోకి 64 పంచాయతీలు : గంటా

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భీమిలి నియోజకవర్గంలోని 64 పంచాయతీలు గల ఆనందపురం, పద్మనాభం, భీమిలి రూరల్ మండలాలు జివిఎంసి విలీనానికి ప్రతిపాదించినట్టు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. దీంతో భీమిలి నియోజకవర్గమంతా జివిఎంసి పరిధిలోకి రానుందని వెల్లడించారు. గురువారం ఎంవిపి కాలనీలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆనందపురం మండలంలో 26, పద్మనాభం మండలంలో 22, భీమిలి రూరల్‌లోని 16 పంచాయతీలు జివిఎంసిలో కలపడంపై ఆయా ప్రాంతాల నాయకులు, ప్రజా ప్రతినిధులతో సమావేశమై అభిప్రాయాలు తీసుకున్నానని తెలిపారు. విలీనానికి వీరందరూ మద్దతు ప్రకటించిన తర్వాతే మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణకు లేఖ రాశానని చెప్పారు. 1.25 లక్షల ఓటర్లు, 2 లక్షల జనాభా గల ఈ ప్రాంతాలు విలీనం తర్వాత పదేళ్ల పాటు పన్నులు పెరగకుండా మినహాయింపు తీసుకుంటామని ప్రకటించారు. 2017లో తమ ప్రభుత్వ హయంలోనే కాపులుప్పాడ, చేపలుప్పాడ తదితర పంచాయతీల విలీనమై గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిందన్నారు. మధురవాడ - భీమిలి పట్టణ ప్రాంతాలు జివిఎంసిలో ఉండగా వీటి మధ్యలో ఉన్న ప్రాంతాలు పంచాయతీలలో ఉండడం వల్ల పాలనాపరమైన ఇబ్బందులు రాకుండా విలీన ప్రతిపాదన చేశామన్నారు. భీమిలి తీరంలో విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి నిబంధనలకు విరుద్ధంగా బీచ్‌లో నిర్మించిన ప్రహరీ కూల్చివేతపై మాట్లాడుతూ ఇది వైజాగ్ ఫైల్స్‌కు ఆరంభం మాత్రమేనని వ్యాఖ్యానించారు.

సరుకు రవాణాలో ఈస్ట్ కోస్ట్ రైల్వే రికార్డు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేవలం 160 రోజుల్లో 100 మిలియన్ టన్నుల వస్తువులను అన్‌లోడ్ చేయడం ద్వారా సరకు రవాణాలో రికార్డు సాధించింది. 2024 సెప్టెంబర్ 7వ తేదీకి 100.44 మిలియన్ టన్నులను విజయవంతంగా అన్‌లోడ్ చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో 6.5 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ పనితీరు గత సంవత్సరం 6.15 మిలియన్ టన్నులను అధిగమించింది. విభాగాల వారిగా ఖుర్దా రోడ్ డివిజన్‌లో 60.38 మిలియన్ టన్నులు, వాల్తేరు డివిజన్‌లో 22.68 మిలియన్ టన్నులు, సంబల్పూర్ డివిజన్లో 17.38 మిలియన్ టన్నులు అన్‌లోడ్ అయ్యాయి. ఈస్ట్ కోస్ట్ రైల్వే తన పరిధిలోని కీలక పరిశ్రమలు పోర్టుల రవాణా అవసరాలకు మద్దతు ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తోందని, రైల్వే పరదీప్, విశాఖపట్నం (వైజాగ్), గంగవరం, గోపాల్‌పూర్, ధామ్రాతో సహ ప్రధాన ఓడరేవులకు సేవలు అందిస్తుందని, ఉక్కు, విద్యుత్, పటిక వంటి క్లిష్టమైన పరిశ్రమల రవాణా అవసరాలను తీరుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

ఉత్తమ సర్వీస్ అడ్వైజర్‌గా మొహమ్మద్ నిజాముద్దీన్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నంలోని లక్ష్మీ హుండాయ్‌లో సర్వీస్ అడ్వైజర్‌గా పనిచేస్తున్న మొహమ్మద్ నిజాముద్దీన్ ఆల్ ఇండియా నేషనల్ స్కిల్స్ చాపియర్ షిప్ 2024లో బెస్ట్ సర్వీస్ అడ్వైజర్ అవార్డును గెలుపొందారు. ఇటీవల ఢిల్లీ హుండాయ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హుండాయ్ మోటార్స్ ఇండియా లిమిటెడ్ సిఒఒ తరుణ్ గార్గ్ చేతుల మీదుగా ఈ అవార్డును మొహమ్మద్ నిజాముద్దీన్ అందుకున్నారు. ఆల్ ఇండియా స్థాయిలో ఈ అవార్డు కోసం 4500 మంది సర్వీస్ అడ్వైజర్లు పోటీపడగా విశాఖపట్నం నుంచి మహమ్మద్ నిజాముద్దీన్ అవార్డు పొందారు.

విశాఖ మార్కెట్‌లో ద బోల్డ్ న్యూ హుండాయ్ ఆల్కజర్ వాహనం



ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : లక్ష్మీ హుండాయ్ ఆధ్వర్యాన గురువారం విశాఖ నగరంలోని రామ టాకీస్ వద్ద ఉన్న సంస్థ కార్యాలయంలో నూతన "ద బోల్డ్ న్యూ హుండాయ్ ఆల్కజర్" వాహనాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ (బిజినెస్ అండ్ ఆపరేషన్స్) పంకజ్ కుమార్, రీజనల్ మేనేజర్ ఆర్వో-2 బాలసుబ్రమణ్యం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ వాహనానికి మొట్టమొదటి కొనుగోలుదారుడైన సిహెచ్ మురళీకృష్ణకు ముఖ్య అతిథుల ద్వారా వాహనాన్ని అందించారు. ఈ సందర్భంగా లక్ష్మీ హుండాయ్ సిఇఒ డాక్టర్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ, 1.5 లీటర్ల టర్బో జిడిఐ పెట్రోల్‌కు రూ.14,99,000, డీజిల్‌కు రూ.15,99,000 ఎక్స్ షోరూం ధరగా ఉందని తెలిపారు. ఇఎస్‌యువి వాహనం విశాలమైన, ఎత్తైన మోడల్ కలిగి ఉందని ప్రీమియం 6, 7 ఎస్‌యువి సౌకర్యం, సౌలభ్యం, భద్రత లక్షణాలతో వినియోగదారులకు డ్రైవింగ్ అనుభవాలను పునర్వచించే సెగ్మెంట్‌తో వస్తుందని ఆయన తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.154/2023 in O.S.139/2013

Between:
Sri Pentakota Ramu Naidu (died) & 12 others ...Petitioners
And:
Sri Koruvada Nageswara Rao & 5 others ...Respondents

NOTICE

To,
Respondent No.7:
Sri Pydada Venkata Rao,
H/o. late Ramanamma,
D.No.2-86/1, Chintalapalem,
Pendurthi Mandal,
Visakhapatnam District.

Please take notice that the petitioners filed the above application to bring the legal representatives of late Koruvada Ramanamma, (3rd defendant) in the suit, therefore you are required to attend before the Court on **30-09-2024** at **10:30 A.M.,** to submit your objections else the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
N. SAI KRISHNA,
Advocate
D.No.53-17-51/3,
Maddilapalem,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 476/2023

Between:
State Bank of India, SME Centre
Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And:
M/s. Sowmya Beauty Parlour & another ...Defendants

SUMMONS

To,
D-1: M/s. Sowmya Beauty Parlour,
Rep. by its Prop: Smt. Kari Kanaka Mahalakshmi, W/o. Srinivasa Rao,
D.No.30-8-2, Bhanu Street,
Dabagardens, Visakhapatnam-20.
D-2: Smt. Kari Kanaka Mahalakshmi
W/o. Srinivasa Rao, Hindu,
aged 38 years, Propritrix of
M/s. Sowmya Beauty Parlour,
D.No.30-8-2, Bhanu Street,
Dabagardens, Visakhapatnam-20.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **03-10-2024** for your appearance on that day at **10:30 A.M.,** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte asper law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI,
Advocate
Balajinagar, Siripuram,
Visakhapatnam.

వరద భాదితులకు సహాయం అభినందనీయం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విజయవాడ వరద భాదితుల సహాయార్థం విశాఖ ప్రజలు ముందుకొచ్చి సాయం చేయడం అభినందనీయమని 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు అన్నారు. గురువారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎవిఎస్ ఓవర్సీస్ యువకులు 35వ వార్డులో వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాలను లెక్కించారు. రూ.37 వేలు ప్రజల నుంచి రాగా తన వంతుగా కార్పొరేటర్ రూ.3000 కలిపి మొత్తం రూ.40 వేలను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీమ్ సభ్యులను కార్పొరేటర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డోల జగదీష్, బాలు, మురళీ, అప్పారావు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: VENKATAGIRI
C.C. No. 46 OF 2024

Kalaganda Subramanyam **...Complainant**
VS
Nadella Srinivasa Rao **...Accused**

SUMMONS TO ACCUSED BY WAY OF SUBSTITUTE SERVICE

Nadella Srinivasa Rao, S/o. Stalin, Christian, aged about 50 Years, Business, D.No.:1-33/134, Vinayaka Nagar, VUDA Colony, Near Venkateswara Temple, Gajuwaka, Visakhapatnam.

Whereas the Complainant has instituted a case against you, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the case or who shall be accompanied by some other person able to answer all such questions on the date 25 -09 -2024 at 10:30 am., in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Take summons that in default of your appearance on the day above mentioned, the case will be heard and determined in your absence.

Hearing date: 25 -09 -2024
V.CHENCHU KRISHNAIAH,
ADVOCATE, VENKATAGIRI,
CONTACT NO:9985398129.

నోటీసు
మహారాజశ్రీ విజయనగరము అదనపు సీనియర్ సివిలు జడ్జి కోర్టులో
I.A.31 of 2024 O.S. 153 of 2017

Between:
డా॥ వీరవల్లి విద్యాసుందర్......వాది/పిటీషనర్
And :
ఎర్నింటి కృష్ణ వగైరా ....రెస్పాండెంట్లు
To
Ejji Tarakeswara Rao, S/o Late వెంకటరావు, వ్యాపారం డోరు నెంబరు 50-51-1, సీతమ్మధార, విశాఖపట్నం-13

పై నెంబరు దావాలో మిమ్ములను 2వ ప్రతివాదిగా చేర్చమని కోరుచూ యిందలి వాది సివిలు ప్రొసీజరు కోడ్ ఆర్డరు 1 రూలు 10 పిటిషనును దాఖలు చేసినారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న ఎడల పై కోర్టువారి ఎదుట **తే 19-9-2024దీని ఉదయం 10-30 గంటల**కు స్వయముగా గాని వకీలు ద్వారా గాని హాజరు కావలసినదిగా యిందు మూలముగా తెలియ జేయడమైనది. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మాణము జరుగునని కూడా తెలియచేయడమైనది.

By Order of the Court
పిలకా శేషాద్రి
వాది తరుపు అడ్వకేట్,
విజయనగరం,
సెల్ : 9866478843

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
IA 121/2022 OS 30/2020

Between:
లంకలపల్లి ఆదిలక్ష్మి ......వాది/పిటీషనరు
And :
గోపిశెట్టి పద్మావతి వగైరాలు
.......ప్రతివాది/రెస్పాండెంట్లు

Notice to R3 :- లంకలపల్లి దేవి, W/o Late గోవింద, S.C Colony, కంచర్ల భాస్కరరావు, ఇంటి ప్రక్కన, ఎండాడ, విశాఖపట్నం.

పై నెంబరు పిటిషనులో అనేకసార్లు పిటిషనరుపై కోర్టువారి నుండి మీకు నోటీసులు పంపినా మీరు తీసుకోనందన సదరు పిటిషనరు IA 121/2022 తే 3-10-2024దీకి వాయిదా వేసిరి కావున **03-10-2024తేదీన ఉదయం 10-30 గంటల**కు మీరు పై కోర్టులో హాజరై పై నెంబరు పిటిషను IA 121/2022లో ఆక్షేపణలున్న ఎడల కోర్టువారికి మనవి చేసుకోవలెను. లేనిచో పై పిటిషను మీ పరోక్షమందు తీర్మానించబడును.

J.Bheemasena Rao
Advocate for Petitioners,
Vizianagaram,
Cell: 9441053628

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
IA 122/2022 OS 30/2020

Between:
లంకలపల్లి ఆదిలక్ష్మి ......వాది/పిటీషనరు
And :
గోపిశెట్టి పద్మావతి వగైరాలు
.......ప్రతివాది/రెస్పాండెంట్లు

Notice to R4 :- లంకలపల్లి హైమ, D/o Late గోవింద, S.C Colony, కంచర్ల భాస్కరరావు, ఇంటి ప్రక్కన, ఎండాడ, విశాఖపట్నం.

పై నెంబరు పిటిషనులో అనేకసార్లు పిటిషనరుపై కోర్టువారి నుండి మీకు నోటీసులు పంపినా మీరు తీసుకోనందన సదరు పిటిషనరు IA 122/2022 తే 3-10-2024దీకి వాయిదా వేసిరి కావున **03-10-2024తేదీన ఉదయం 10-30 గంటల**కు మీరు పై కోర్టులో హాజరై పై నెంబరు పిటిషను IA 122/2022లో ఆక్షేపణలున్న ఎడల కోర్టువారికి మనవి చేసుకోవలెను. లేనిచో పై పిటిషను మీ పరోక్షమందు తీర్మానించబడును.

J.Bheemasena Rao
Advocate for Petitioners,
Vizianagaram,
Cell: 9441053628

చాకలి ఐలమ్మ, రామకృష్ణలకు ఘననివాళి



నివాళులర్పిస్తున్న రజక వృత్తిదారులు, నేతలు

ప్రజాశక్తి- మాధవధార : తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ, విద్యుత్తు రోరాట అమరవీరులు సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతిని గురువారం నగరంలోని పలు రజక ప్రాంతాల్లోని దోబీఘాట్ల వద్ద రజక వృత్తిదారులు జరుపుకున్నారు. ఏపి రజక వృత్తిదారుల సంఘం, విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ, సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోకాడ రాము అధ్యక్షత వహించిన కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం. జిల్లా కార్యదర్శి ఎం.ఈశ్వరరావు, రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ చైర్మన్ పొన్నాడ మోహనరావు, అనకాపల్లి, రజక సంఘం అధ్యక్షులు అడ్డూరి శ్రీనివాసరావు, పాలమూరు గురునాధరావు, కశింకోట జయనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నవాబులకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం భుక్తి కోసం, దొరల దోపిడీ వ్యవస్థ నుంచి విముక్తి కోసం పోరాడి మరణించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అలాగే విద్యుత్తు పోరాటంలో సత్తెనపల్లి రామకృష్ణ అమరులయ్యారన్నారు.రజకులకు సామాజిక రక్షణ చట్టం, ఉపాధి, వృత్తి స్థలాలు, పరికరాలు, సంక్షేమ పథకాలు, జిఒలను అమలు చేయడమే వారికిచ్చే ఘననివాళి అన్నారు. కార్యక్రమంలో రజక నాయకులు టి ఈశ్వరరావు, బి రాజారావు, కె.గోవిందరావు, కె పరదేశీరావు.కె లక్ష్మి. కె సత్యనారాయణ, కె బంగారుబాబు, జె.నాగరాజు, ఎం.శ్రీనివాసరావు, ఎస్ ఈశ్వరరావు, ఎం.అప్పారావు, ఎం రమణ, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు

చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం

గాజువాక : చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ అదే స్ఫూర్తితో పోరాటాలు చేయాలని సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు కోరారు. గురువారం సాయంత్రం గాజువాక సిఐటియు కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సభ నిర్వహించారు. ఆమె చిత్రపటానికి జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ ఎం రమేష్ కుమార్, కెవిపిఎస్ నాయకులు ఎం సుబ్బన్న, ఎం సరోజిని, ఇమ్మానుయేల్, సిఐటియు నాయకులు ఎం రాంబాబు, ఐద్వా నాయకులు కె.సంతోషం, ఎం.శ్రీదేవి, చిరంజీవి, కె.కిరీటం నివాళులర్పించారు.



వర్ధంతి సభలో మాట్లాడుతున్న రాంబాబు

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి -తగరపువలస :భీమిలి మండలం, మజ్జిపేట జెడ్‌పి హైస్కూల్‌లో గురువారం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పౌష్టికాహార దినోత్సవం సందర్భంగా వంటల పోటీలు, పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.మ్యాజి క్ బస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మజ్జి సూరి నాయుడు, హెచ్‌ఎం ఉషారాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జానకి, రఘు ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం నుంచి వెంకటరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, మ్యాజిక్ బస్ ట్రెనింగ్ కమ్ మోన ంగ్ అధికారి దూడ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో పౌష్టికాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు

అంధ బాలికల ఆశ్రమ పాఠశాలకు షెడ్ వితరణ

ప్రజాశక్తి -మధురవాడ : సాగరనగర్‌లోని ప్రభుత్వ అంధ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఇన్నర్‌వీల్ క్లబ్ పూర్వ అధ్యక్షురాలు రత్న జగన్నాథం వితరణ చేసిన రూ.3.50లక్షలతో నిర్మించిన షెడ్‌ను గురువారం ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా 302 చైర్మన్ ఎ.లక్ష్మి శ్రీనివాస్ ప్రారంభించారు.కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ వాల్తేర్ అధ్యక్షురాలు ఎన్. రాజేశ్వరి, కార్యదర్శి ఎం.స్వాతి, సభ్యులతోపాటు ఇన్నర్ వీల్ క్లబ్ వాల్తేర్ పిడిసి వల్లి రామగోపాల్, సంస్కృతి పాఠశాల ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కొబ్బరి, మామిడి, వేప తదితర పండ్ల, ఔషధ జాతి మొక్కలు నాటారు. పాఠశాల ప్రిన్సిపల్ షేక్ నూర్జహాన్, సిబ్బంది పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనానికి

జివిఎంసిలో తీర్మానం చేయాలి

మేయర్‌కు సిపిఎం, సిపిఐ ఫ్లోర్‌లీడర్ల లేఖ

ప్రజాశక్తి-విశాఖపట్నం : త్వరలో జరగనున్న జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను తక్షణం సెయిల్‌లో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, కేంద్ర స్టీల్ మంత్రిని అఖిలపక్ష లీడర్లు కలవటానికి అవసరమైన తీర్మానం చేయాలని కోరుతూ సిపిఎం, సిపిఐ ఫ్లోర్ లీడర్లు డాక్టర్ బి.గంగారావు, ఎజె.స్టాలిన్ గురువారం మేయర్ గొలగాని హరి వెంకటకుమారికి లేఖ రాశారు. లేఖలో వారు పేర్కొన్న వివరాలిలావున్నాయి... 'ప్రతిష్టాత్మకమైన విశాఖ స్టీల్ ప్లాంట్ తీవ్ర ప్రమాద స్థితికి నెట్టబడింది. రేపో మాపో మూతబడే ప్రమాదం ఏర్పడింది. రోజుకు 21 వేల టన్నుల స్టీల్ ఉత్పత్తి కావాలి. కానీ 5వేల టన్నులకు ఉత్పత్తి పడిపోయింది. మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లకు రెండింటినీ మూసేశారు. మరికొన్ని కీలక డిపార్ట్‌మెంట్లను కూడా మూసివేయటానికి సిద్ధం చేశారు. బొగ్గు, ఐరన్‌ఓర్ సరఫరాను కుట్రతో అడ్డుకుంటున్నారు. విద్యుత్ స్తంభన ఏర్పడింది. రోజువారీ ఖర్చులకు కూడా నిధులు లేని సమస్యను సృష్టించి ప్లాంట్‌ను దివాలా అంచుకు తీసుకెళ్తున్నారు. కార్మికులకు, ఉద్యోగులకు వేతనాలు కూడా సకాలంలో చెల్లించకపోగా, సదుపాయాలపై కోతవిధిస్తూ రెండో వైపు కార్మికులను తొలగించటానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ పరిస్థితుల్లో 25 లక్షలమంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మన జివిఎంసి కౌన్సిల్ తక్షణమే ప్లాంట్‌ను రక్షించటానికి అన్ని చర్యలు చేపట్టాల్సిన చారిత్రిక బాధ్యత ఏర్పడింది.

తీర్మానం ప్రతిపాదన

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను స్ట్రాటజిక్ సేల్ నిర్ణయం కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించి సెయిల్‌లో విలీనం చేయాలని, ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యం అనగా 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించాలని, సొంత ఇనుప గనుల కేటాయింపుతో పాటు వెంటనే 5వేల కోట్లు వర్కింగ్ క్యాపిటల్ మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర స్టీల్ మంత్రిని జివిఎంసిలోని అఖిలపక్ష పార్టీల బందం కలిసి విజ్ఞప్తి చేయటానికి తీర్మానం చేయాలని, ఈ తీర్మానం కౌన్సిల్ ఆమోదానికి టేబుల్ అజెండాగా పెట్టాలని కోరుతున్నాం' అని పేర్కొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -మధురవాడ: పరదేశిపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని పరదేశిపాలెం 11కెవి ఫీడర్‌చ అలాగే మారికవలస సబ్ స్టేషన్ పరిధిలోని జెకె లేఅవుట్స్ ఫీడర్ పరిధిలో నిర్వహణ, మరమ్మతు పనుల దృష్ట్యా ఈనెల 13న శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మూడవ జోన్, ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్స్ డిఇఇ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఆయా ఫీడర్ల పరిధిలోని పరదేశిపాలెం, ఇడబ్ల్యుఎస్ కాలనీ, కొత్త పరదేశిపాలెం, పాత పరదేశిపాలెం, డంపింగ్ యార్డ్ ఇండస్ట్రీస్, చిలుకూరు లేఅవుట్, తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

జిఒ115 రద్దు చేయాలని నిరసన



విమ్స్ ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలుపుతున్నస్టాఫ్ నర్సులు

ప్రజాశక్తి - ఆరిలోవ : రాష్ట్రంలో ఎఎన్‌ఎంలుగా పనిచేస్తున్న వారికి జిఎన్‌ఎం శిక్షణ ఇచ్చి స్టాఫ్ నర్స్ ఉద్యోగాలను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ 115ను తక్షణమే రద్దు చేయాలని విమ్స్ స్టాఫ్ నర్సులు డిమాండ్ చేసారుగురువారం ఉదయం విమ్స్ ప్రధాన ప్రవేశం వద్ద కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు భారీ నిరసన చేపట్టారు. కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని, జిఒ 115ను వెంటనే రద్దు చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఇన్‌చార్జ్ స్టాఫ్‌నర్స్ జయరాజు, భారతి, శాంతి, శ్రావణి, మౌనిక పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్ వద్ద నర్సుల స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యాన కాంట్రాక్టు నర్సులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నర్సుల స్ట్రగుల్ కమిటీ స్టేట్ కార్య నిర్వాహక సభ్యులు కె.సూర్యకళ, పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ నెల 11 ఎఎన్‌ఎంలకు స్టాఫ్‌నర్సులుగా పోస్టింగ్ ఇస్తూ నిర్వహించే కౌన్సిలింగ్‌ను నిలిపివేయాలని, లేకుంటే నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు హెడ్‌నర్సులు జి.శాంతమ్మ, కె.మణి, ఎస్.మురళీధర్, బి.భవాని, టి.రవి, పి.మాలతి, కె.పద్మశ్రీ, రేణుక, భారతి, పోరాట కమిటీ మెంబర్స్, హెడ్ సిస్టర్స్, రెగ్యులర్ స్టాఫ్ నర్సులు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు, పాల్గొన్నారు.

నక్కపల్లి:జీవో 115 ను రద్దు చేసి ,తమ సర్వీసును రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు డిమాండ్ చేశారు. స్థానిక 50 పడకల ఆసుపత్రిలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు గురువారం నిరసన తెలిపారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీవో 115 వల్ల తమ జీవితాలు అగమ్యగోచరంగా మారనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్టాఫ్ నర్సులు వరలక్ష్మి, కావేరి, జీవనజ్యోతి, వనజ, వరలక్ష్మి, కుమారి, నూకరత్నం, కృష్ణవేణి, అప్పలనర్స పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:నర్సీపట్నంలోని కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు ఆందోళన చేపట్టారు. ముందుగా ఏరియా ఆసుపత్రి నుంచి ఆర్డీవో కార్యాలయంకు చేరుకొని ఆర్డీవో జయరాంకు వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పీకర్ అయ్యన్న సానుకూలంగా స్పందించి హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటతో ఫోన్లో మాట్లాడారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో సిఐకి గాయాలు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఎదురెదురుగా వస్తున్న పోలీసు జీపు, కారు ఢీకొన్న ఘటనలో జీపులో ప్రయాణిస్తున్న గ్రేహౌండ్స్ సిఐ చంద్రశేఖర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలివి. బిఆర్‌టిఎస్ మధ్య రోడ్డులో హనుమంతువాక నుంచి అడివివరం వైపు వెళ్తున్న గ్రేహౌండ్స్ పోలీసు జీపు, అడివివరం నుంచి హనుమంతువాక వైపు వస్తున్న ప్రయివేటు కారు సంజయ్‌గాంధీ కాలనీ వద్ద ఎదురెదురుగా వచ్చి బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో పోలీసు జీపులో ఉన్న గ్రేహౌండ్స్ సిఐ చంద్రశేఖర్ కాలుకు స్వల్పగాయమైంది. ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దుకాణాల తొలగింపులో ఉద్రిక్తత

ప్రజాశక్తి -గాజువాక : ప్రైవేట్ స్థలానికి అడ్డంగా ఉందని అధికార పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తుల ఫిర్యాదుతో .జివిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల దుకాణాల తొలగింపు ప్రక్రియతో వుడా కాలనీలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.గురువారం సాయంత్రం అందిన ఫిర్యాదు మేరకు ఉడా కాలనీ రోడ్డుపై ఉన్న షాపులు తొలగించడానికి జివిఎంసి గాజువాక టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చారు. షాప్ యజమానులు అందరూ ఒక్కసారిగా అధికారులపై తిరగబడడంతో వెనుదిరిగారు. ఎన్నో సంవత్సరాలుగా చిన్నపాటి టిఫిన్ షాపులు పెట్టుకొని జీవిస్తున్న తమకు, అధికార పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారని చెప్పి, షాపులు తొలగిస్తే తామెలా బతకాలని బాధితులు అడ్డుకున్నారు. దీంతో అధికారులు చేసేది లేకపోక వెనుదిరిగారు.

మెడ్‌టెక్ యూనివర్సిటీని

ప్రభుత్వమే నిర్వహించాలి

ప్రజాశక్తి- మాధవధార : విశాఖ నగరంలో ఏర్పాటుకానున్న మెడ్‌టెక్ యూనివర్సిటీని పిపిపి పద్ధతిలో కాకుండా ప్రభుత్వమే నిర్వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, రాష్ట్ర కాంగ్రెస్ ఒబిసి విభాగం చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ దగ్గరలోని నడుపూరు, పెద్దగంట్యాడ గ్రీన్ ఫీల్డ్ గ్లోబల్ విశ్వవిద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఆ వర్సిటీలో ఉన్నత విద్యా కోర్సులలో అడ్మిషన్ ప్రారంభించాలనుకోవడం మంచిదే కానీ, ఆ విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలోనే నిర్వహించాలనుకోవడం సరికాదన్నారు. పిపిపి విధానంలో వర్సిటీని నిర్వహిస్తే లక్షల్లో ఫీజుల భారంతో పేద,బలహీన వర్గాల విద్యార్థులు ఈ వర్సిటీలో చదువుకునే అవకాశం కోల్పోతారన్నారు. .మెడ్‌టెక్ విశ్వవిద్యాలయం కోసం 2014-16లో నడుపూరు, పెద్దగంట్యాడకు చెందిన రైతులు 275 ఎకరాల భూమి కారు చౌకగా ఇచ్చారని, పేదలు ఇచ్చిన భూముల్లో ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో వైద్యపరికరాల తయారీ, పరిశోధన, శిక్షణ, ఉద్యోగాల కల్పన వంటి చర్యలు చేపట్టాల్సి ఉండగా, ఇపుడు పిపిపి విధానంలో దీని నిర్వహణ వల్ల పూర్తి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందకుండా పోతాయన్నారు. దీనిపై సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టి సారించి, సామాన్యులకు మేలు జరిగేలా ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మెడ్‌టెక్ వర్సిటీని నిర్వహించే చర్యలు చేపట్టాలని కోరారు

బ్లీచింగ్ పౌడర్ అందజేత

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని చిప్పాడ, దివీస్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రూ 4.20 లక్షల విలువైన చెరో 270 బస్తాలు బ్లీచింగ్, సున్నం పౌడర్ బస్తాలను గురువారం మండల పరిషత్ కార్యాలయానికి అందజేసింది. ఈ మేరకు ఇఒపిఆర్‌డి జి అప్పలరాజుకు దివీస్ సిఎస్ఆర్ మేనేజర్ సురేష్ కుమార్ వీటిని అందజేశారు.కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శులు, దివీస్ ప్రతినిధులు ఎ శ్రీనివాస్, నరసింహపాల్గొన్నారు

ఉత్సాహంగా చిన్నారులకు ఆటల పోటీలు



సాగర్ నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యాన చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం చిన్న పిల్లలకు నిర్వహిస్తున్న ఆటలపోటీలు

25లోగా ఇళ్లకు జియో ట్యాగింగ్



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్‌సికనక మహాలక్ష్మి

ప్రజాశక్తి- భీమునిపట్నం : గత ప్రభుత్వ హయాంలో మంజూరై, వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లకు ఈ నెల 25లోగా జియోట్యాగింగ్ పూర్తి చేయాలని జివిఎంసి ఒకటో జోన్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి ఆదేశించారు. గురువారం స్థానిక జోనల్ కార్యాలయంలో నాలుగు వార్డుల సచివాలయ ఎమినిటీ, వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఏపి గృహనిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఆనందపురం మండలం జగన్నాధపురం, గొట్టిపల్లి, పద్మనాభం మండలం తునివలస-2 లేఔట్‌లలో ఒకటో జోన్ పరిధిలోని లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లలో 498 ఇళ్లకు జియో ట్యాగింగ్ చేయాల్సి ఉందని హౌసింగ్ అర్బన్ ఎఇఇ దువ్వ శేషబాబు వివరించగా, ఆయా ఇళ్ల వద్దకు లబ్ధిదారులను తీసు ఫోటోలు తీసి యుద్ధ ప్రాతిపదికన జియో ట్యాగింగ్ చేయాలని జెడ్‌సి సూచించారు. సమావేశంలోఒకటో జోన్ యుసిడి ఎపిడి వై.సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌కు సిసి రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి- ఆనందపురం: ఆనందపురం బాలికల హాస్టల్‌కు వెళ్లే మార్గం, శ్రమజీవుల కాలనీ రోడ్డుపనులు గురువారం ప్రారంభమయ్యాయి. మూడు నెలల క్రితం మండల పరిషత్ నిధులు రూ 6 లక్షలతో రోడ్డు మధ్యలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేశారు. నిధులు తక్కువ కావడంతో రోడ్డు పనులు చేపట్టలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు రాళ్లుతేలి, రోడ్డు అధ్వానంగా మారడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో ఎంపిపి డాక్టర్ మజ్జి శారదా ప్రియాంక, వెంకట్రావు చొరవ తీసుకొని మండల పరిషత్ నిధులు రూ. 8 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణపనులు ప్రారంభించారు. బోని, ఆనందపురం రోడ్డు నుండి బాలికల హాస్టల్ వరకు 120 మీటర్ల సిసి రోడ్డు, యుజిడి పైపులైన్ కలిసి రూ.14 లక్షలతో పనులు ప్రారంభించామని,20 అడుగుల రోడ్డును త్వరలో పూర్తి చేస్తామని, ఇంజనీరింగ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో బాలికల హాస్టల్ విద్యార్థులు, శ్రమజీవుల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

14, 15 తేదీల్లో భీమిలిలో యోగా పోటీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఈ నెల 14, 15 తేదీల్లో స్థానిక సన్ స్కూల్ ఆవరణలో 49వ రాష్ట్ర యోగా స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ -2024 పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురు వారం ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల నుంచి సుమారు 500 మంది ఈ పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్స్, వెటరన్స్ వారీగా పురుషులు, మహిళలు వేర్వేరు జట్లుగా పోటీలు జరుగుతాయన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, యోగా పోటీల నిర్వాహకులు డాక్టర్ యు.రామారావు, ఎన్ శ్రీనివాసరావు, జెడి చక్రవర్తి, కె వెంకటేష్ పాల్గొన్నారు

ఆర్‌టిసి బస్సుల పునరుద్ధరణకు వినతి



గంటాకు వినతిపత్రం ఇస్తున్న కృష్ణమూర్తి

ప్రజాశక్తి -భీమునిపట్నం: భీమిలి, విజయనగరం మధ్య ఆర్‌టిసి బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ఫోరం ఫర్ బెటర్ స్థానిక అధ్యక్షులు రాజేటి బసవకృష్ణమూర్తి కోరారు. ఈమేరకు గురువారం స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.భీమిలి నుంచి అనకాపల్లి, సింహాచలం ప్రాంతాలకు కూడా ఆర్‌టిసి బస్సు సదుపాయం అందుబాటులోకి తేవాలని కోరారు.పర్యాటకంగా, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతున్న భీమిలికి ముఖ్య ప్రాంతాలతో ఆర్‌టిసి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని బవవ కృష్ణమూర్తి తెలిపారు

స్టీల్‌ప్లాంటు రక్షణకు 15న మహాధర్నాను జయప్రదం చేయండి

- సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు, కార్పొరేటర్ గంగారావు తదితరులు

ప్రజాశక్తి- కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ విధ్వంసాన్ని మోడీ ప్రభుత్వం ఆపి సెయిల్‌లో విలీనం చేయాలని, టిడిపి, జనసేన కూటమి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి స్టీల్‌ప్లాంట్ రక్షణకు పూనుకోవాలని, ప్లాంటుకు సొంతగనులు, వర్కింగ్ కేపిటల్ ఇవ్వాలని, ప్లాంటును పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించాలని, ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని, నిర్వాసితులకు ఉద్యోగాలివ్వాలని, అధికారులు, పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికులందరికీ సకాలంలో జీతాలివ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న పాత గాజువాకలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు విజ్ఞప్తి చేశారు మహాధర్నా పోస్టర్‌ను సిఐటియు జిల్లా కార్యాలయంలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, బి.పద్మ, బి.ఈశ్వరమ్మ, బి.జగన్‌తో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ, తమకు అధికారం ఇవ్వండి, స్టీల్‌ప్లాంట్ అమ్మకం జరగదు, ప్రభుత్వ రంగంలో మరింత బలోపేతం చేస్తాం, ఇది తమ బాధ్యత అని ఇటీవల జరిగిన పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర బిజెపి, రాష్ట్ర టిడిపి, జనసేన కూటమి ప్రజలకు వాగ్దానం చేసాయని గుర్తుచేశారు. దీనిని స్టీల్‌ప్లాంటు కార్మికులు, ప్రజలు నమ్మి రాష్ట్రంలో ఎక్కడా లేనంతగా విశాఖ ఎంపీ, గాజువాక ఎమ్మెల్యేకు అత్యధిక మెజార్టీ ఇవ్వడంతోపాటు విశాఖ ఎమ్మెల్యే స్థానాలన్నింటిలోను కూటమి అభ్యర్థులను మెజార్టీతో ప్రజలు గెలిపించారన్నారు. వీరు గెలిచి పదవీ ప్రమాణం చేసిన తరువాత స్టీల్‌ప్లాంటు గురించి చేసిన ప్రకటనలు, కేంద్ర ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డి. కుమార స్వామి విశాఖ ఉక్కు పర్యటన, హామీలు కార్మికులకు, ప్రజలకు నమ్మకం కలిగించాయన్నారు. కానీ ఆచరణలో ప్లాంటును అగాధంలోకి నెట్టే చర్యలు కేంద్రం చేపబడుతుంటే టిడిపి కూటమి కేంద్రాన్ని నిలదీయక పోవడం ప్రజల ఆశలను వమ్ముచేయడమేనని పేర్కొన్నారు. స్టీల్ ప్లాంటులో 3 బ్లాస్ట్ ఫర్నేస్‌ల ద్వారా రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి సామర్థ్యం ఉంటే నేడు 5 వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోందని తెలిపారు. దీనికి కావలసిన ఇనుప ఖనిజం, బొగ్గు పూర్తి స్థాయిలో సరఫరా కాకుండా కేంద్రం అడ్డుకుంటోందని, రెండు ఫర్నేస్‌ల ఉత్పత్తి ఆపేశారని తెలిపారు. దీనివల్ల ఉత్పత్తి నిలిచిపోవడమేకాక సంస్థలోని బ్యాటరీలు, ఇతర విభాగాలు, యంత్రాలకు అపార నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు 536.6 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉందన్నారు. స్టీల్ ప్లాంటు నడవడానికి 315 మెగావాట్లు విద్యుత్ సరిపోతుందని, మిగులు విద్యుత్తును ప్లాంటు బయటకు విక్రయించేదని తెలిపారు. బొగ్గు, ముడిసరుకు లేక 120 మెగావాట్లు విద్యుత్ మాత్రమే నేడు ఉత్పత్తి అవుతోందని, ఫలితంగా ప్రతినెల ప్లాంటు రూ.45 నుండి రూ.80 కోట్లు వరకు ఎపిఇపిడిసిఎల్ దగ్గర విద్యుత్ కొనాల్సిన దుస్థితిని కేంద్రం కల్పించిందని విమర్శించారు. ప్లాంట్ ఆర్థిక కష్టాల్లో ఉందని, రూ.10 వేల కోట్లు వర్కింగ్ కేపిటల్ ఇవ్వండి, లేదా కేంద్రం మధ్యవర్తిగా ఉండి బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించండని, సంస్థను పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిపించండి, సంవత్సరం తిరగక ముందే సంస్థను లాభాలు బాట పట్టిస్తామని ప్లాంటు ఉద్యోగులు, కార్మికులు చెబుతున్నా మోడీ ప్రభుత్వం ఖాతరు చేయకపోవడం దుర్మార్గమన్నారు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటురంగ స్టీల్‌ప్లాంట్లకు కేంద్రం సొంతగనులు కేటాయించిందని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం కేటాయించుచడంలేదన్నారు. దీనివలన ప్రతి టన్ను ఉక్కు ఉత్పత్తికి రూ.4 వేల పైబడి అదనపు ఖర్చు అవుతోందని, విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలకు ఇది ప్రధాన కారణంగా ఉందని వివరించారు. జీతాల్లో సక్రమంగా ఇవ్వకపోవడం, కోత విధించడం, కార్మికులకు బలవంతపు విఆర్ఎస్, ఉద్యోగుల కుదింపు తదితర చర్యలు చేపట్టి అన్ని రూపాల్లోను స్టీల్‌ప్లాంటును బిజెపి ప్రభుత్వం అగాధంలో నెడుతోందని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్‌ను రోజు రోజుకూ కేంద్రం దెబ్బతీస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు ఎందుకు నిలదీయడంలేదని ప్రశ్నించారు. సెయిల్‌లో విలీనం చేసేందుకు టిడిపి, జనసేన కూటమి చిత్తశుద్ధితో కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు.

25నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పలువురు అధికారులు

ప్రజాశక్తి -గాజువాక : జన విజ్ఞాన వేదిక గాజువాక, స్టీల్‌జోన్ కమిటీల ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి నిర్వహించనున్న చెకుముకి సైన్సు సంబరాలు -2024 వాల్‌పోస్టర్‌ను గురువారం గాజువాకలో ఆవిష్కరించారు. ఎపి బాలల హక్కుల రక్షణ కమిటీ సభ్యులు గొండు సీతారాం, గాజువాక ఎంఇఒలు సునీత, విశ్వనాథం, జిప్సా అధ్యక్షులు పి భాస్కర్, కార్యదర్శి గిరీష్ శ్రీనివాసరావు, కెవి. సత్యనారాయణ, యం. రంగనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎస్‌వికె. పరశురాం మాట్లాడుతూ35ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 8, 9, 10 తరగతుల విద్యార్థుల్లో శాస్త్రసాంకేతికపై అవగాహన, అభివృద్ధికి తద్వారావారిని భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఆశయంలో జనవిజ్ఞాన వేదిక కృషిచేస్తుందన్నారు. చెకుముకి సైన్స్‌పోటీల షెడ్యుల్‌ను వెల్లడించారు. ఈ నెల 25న పాఠశాలల స్థాయిలోనూ, అక్టోబర్ 1-3 తేదీల్లో మండలస్థాయి , వచ్చేనెల 27న జిల్లాస్థాయిలో నవంబర్ 9,10తేదీల్లో.రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీల విజయవంతానికి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

పోలీసుల చొరవతో రోడ్డు మరమ్మతులు



గుంతలు పూడ్చుతున్న పోలీసులు, యువత

ప్రజాశక్తి -గోపాలపట్నం : గోపాలపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో సింహాచలం రైల్వేస్టేషన్ నుంచి కొత్తపాలెం వెళ్లే మార్గంలో గుంతలతో అధ్వానంగా ఉన్న రోడ్డును స్థానిక యువత సాయంతో ట్రాఫిక్ పోలీసులు మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రహదారి మొత్తం గోతులమయంగా మారింది. వందలాది వాహనదారులు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన గోపాలపట్నం ట్రాఫిక్ ఎస్ఐ జయకుమార్ తమ సిబ్బంది సహకారంతో గుంతల పూడ్చే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కొత్తపాలెనికి చెందిన ట్రాక్టర్ యజమాని సిమెంటు పిక్క మిశ్రమాన్ని తన సొంత నిధులతో సమకూర్చారు. కార్యక్రమంలో, ట్రాఫిక్ ఎస్ఐ జయకుమార్, ట్రాఫిక్ పోలీసులు, స్థానిక యువత పాల్గొన్నారు

కృత్రిమ మేధపై పరిశోధనలకు గీతం వర్సిటీకి భారీ ప్రాజెక్టు

ప్రజాశక్తి -మధురవాడ: కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ లక్ష్యాలలో భాగంగా కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), మెషిన్ లెర్నింగ్ పరిశోధనలకు భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి భారీ పరిశోధన ప్రాజెక్టును మంజూరు చేసింది. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్. పి.భరణి చంద్రకుమార్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా వ్యవహరించనున్నారు. ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, వికాస్ శ్రీ వాత్సవ్‌లు ఈ పరిశోధన ప్రాజెక్టుకు సహకారం అందించనున్నారు.

ఈ ప్రాజెక్టులో భాగంగా పరిశోధనలతో పాటు కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్‌లలో టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌ను గీతం విశ్వవిద్యాలయంలో నెలకొల్పనున్నారు. ఈ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ ద్వారా దాదాపు 50 స్టార్టప్‌లను విశాఖలో ప్రోత్సహించడంతో పాటు 2026 నాటికి కనీసం 20 ఐటి ఉత్పత్తులను మార్కెట్‌లోకి తేవాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్. పి.భరణి చంద్రకుమార్ తెలిపారు. దాదాపు రూ.4.57 కోట్ల వ్యయంతో నిర్వహించనున్న ఈ పరిశోధన, టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌లో భాగంగా నెలకొల్పే ప్రాజెక్టు కేంద్రం ద్వారా పరిశోధనలు, స్టార్టప్‌ల ఏర్పాటు, సాంకేతిక పత్రాలను వెలువరించడం, నూతన ఐటి ఉత్పత్తుల అభివృద్ధి, పేటెంట్ హక్కులను పొందడం జరుగుతుందనివెల్లడించారు.

కాగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌పై ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించిన గీతం పరిశోధక బృందాన్ని ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు అభినందించారు.

విశాఖలో ఏచూరి

గురువారం కన్నుమూసిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి విశాఖతో ఎనలేని అనుబంధం ఉంది. ఇక్కడ జరిగిన పలు కార్యక్రమాలకు ఆయన విచ్చేశారు. 2015లో విశాఖ వేదికగా జరిగిన సిపిఎం జాతీయ మహాసభలోనే ఆయన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన చేసిన ప్రసంగం అందరిలో చైతన్యం నింపింది. ఆయన విశాఖలో పర్యటించిన క్రమంలో కొన్ని దృశ్యాలివీ..!



విశాఖలో 2015లో జరిగిన సిపిఎం 21వ జాతీయ మహాసభ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అభివాదం చేస్తున్న సీతారాం ఏచూరి తదితరులు



విశాఖ తీరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బివి.రాఘవులుతో సీతారాం ఏచూరి



విశాఖలో జరిగిన సిపిఎం జాతీయ మహాసభకు విచ్చేసిన సీతారాం ఏచూరికి జ్ఞాపిక అందజేస్తున్న గీతం అధికారులు



ఉక్కు రక్షణ బహిరంగ సభలో కార్మికులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న సీతారాం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి



విశాఖ తీరంలో సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.నర్సింగరావు, వైవితో సీతారాం ఏచూరి



ఉక్కు రక్షణ బహిరంగ సభలో సిపిఎం ఉత్తరాంధ్ర నాయకులు, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలతో కలిసి అభివాదం చేస్తున్న సీతారాం ఏచూరి

సెజ్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-కె.కోటపాడు

ఎస్ఇజెడ్ ఏర్పాటుతో ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోవడమే కాకుండా పెద్ద ఎత్తున యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం మండలంలోని ఆర్లే, గుల్లేపల్లి గ్రామాల మధ్యలో ఉన్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. రెవెన్యూ అధికారులు సమర్పించిన భూముల వివరాలపై ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉందా లేదా అని జిల్లా కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇప్పటికే సాగులో ఉన్న భూముల యజమానుల అంగీకారాన్ని అడిగారు. హానికారిక పరిశ్రమలు తప్ప మిగిలినవి ఏవైనా మాకు అంగీకారమే అంటూ రైతులు బదులిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఎస్ఇజెడ్‌కు అవసరమైన వెయ్యి ఎకరాల భూములు ఇక్కడ సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇంకా ఏమైనా అదనపు భూమి కావాలన్నా సేకరించడం జరుగుతుందని చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా మాడుగుల నియోజకవర్గాన్ని ప్రభుత్వం గుర్తించిందని, ఈ నియోజకవర్గంలో రెండు సెజ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. తొలి దశలో ఆర్లె భూములను పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చిన్నికృష్ణ, తహశీల్దారు రమేష్ బాబు, ఎంపీడీవో అప్పలరాజు, టిడిపి నాయకులు పైలా ప్రసాద్‌రావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూముల వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

సిఐ విజయ్ కుమార్‌కు అభినందనలు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం పట్టణ సీఐ విజయ్ కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ చిన్నియాదవ్, ప్రధాన కార్యదర్శి ఆళ్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అలాగే పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని దీనిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో కలిసి కృషి చేయాలకోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి అప్పారావు, కోశాధికారి బొడ్డు సోమరాజులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరాజులు, రైతు సంఘం నాయకులు ఆడారి బుచ్చి రాము, వాసుపల్లి తాతయ్యలు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-కె.కోటపాడు : గర్భిణిలు పౌష్టికాహారంతోనే ఆరోగ్యం వస్తుందని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోషణ మాసోత్సవ సభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. గర్భంలో శిశువు ఊపిరి పోసుకుంది మొదలు జన్మించే వరకు గర్భిణీ తగినంత పోషక ఆహారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న అతి విలువైన పోషకాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని, దాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలోని 14 కేంద్రాలకు పక్కా భవనాలు లేవని త్వరలో వాటిని మంజూరు చేస్తానని తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, సిడిపిఓ మంగతాయారు, టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు, మాజీ ఎంపిపి సబ్బవరపు పుష్పవతి రామునాయుడు, లెక్కల మల్లేశ్వరరావు, డోకల నరసింహామూర్తి, దాడి ఎరుకనాయుడు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : మండలంలో జమ్మాదులపాలెం. పరవాడపాలెం గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలు సభ్యులకు అంగన్వాడీ, వైద్య సిబ్బందితో పోషణ మాసోత్సవాలు గురువారం అవగాహన కల్పించారు. రక్త హీనత నివారణ చర్యలు, పిల్లలు ఎదుగుదల, ఎత్తుకు తగ్గ బరువు, సమతుల్యత ఆహారం, ప్రతీ మహిళ సభ్యురాలు న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలన్నారు. ప్రతీ మహిళ సభ్యురాలు పెరటిలో కిచెన్ గార్డెన్‌లు పెంచాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్మైల్, ఏపిఎం శ్రీనివాసరావు, సీసీ రామకష్ణ, విఓ ఏ.కుమారి, అంగన్వాడీ కార్యకర్త,సూర్య కుమారి, తదితరులు పాల్గొన్నారు.

326వ రోజుకు నిరసన

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలం పెదకలవలపల్లిలో తమకు న్యాయం చేయాలని కోరుతూ నాబ్ నిర్వాసితులు చేపట్టిన నిరసన కార్యక్రమం 326 రోజుకు చేరింది. అయినా నేటికీ జిల్లా అధికారులు స్పందించకపోవడంపై మాజీ ఎంపీటీసీ రావి దేముళ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మారిశెట్టి నరసింగరావు, బొదుపు పెదబుల్లి, యలమంచిలి వరాలమ్మ, కళవలపల్లి అప్పాలనరస, ముత్యాల నూకాల్లమ్మ తరితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన టైటష్

ప్రజాశక్తి-దేవరాపల్లి : నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన టి.మల్లేశ్వరరావును కాశీపురం నిస్సి మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవ డాక్టర్ టైటష్ గొర్లె గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సైకు టైటష్ పుష్పగుచ్ఛం అందించి సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైను కలిసిన వారిలో విగ్నేష్ ల్యాబ్ అధినేత దేవరాపల్లి పవన్, కర్రీ నాగేష్ కర్రీ ఈశ్వరరావు, రాజు, ప్రకాష్ తదితరులున్నారు.

ఘనంగా మరిడిమాంబ పండగ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలో జీ.భీమవరంలో శ్రీమరిడిమాంబ అమ్మవారి పండగ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, టీడీపి మాజీ జిల్లా అధ్యక్షులు దాడి రత్నకర్‌లు వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, బుదిరెడ్డి చిన్న, పెంటకోట రాము, వేగి గోపి కష్ణ, సిదిరెడ్డి శ్రీను, ఎంపీటీసీ ఎస్. కే దర్గా, మాజీ ఎంపిటిసి నాగ రత్నం, వేగి దొర బాబు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

యోగా పోటీల విజేతకు అభినందన

ప్రజాశక్తి-కశింకోట : ఇటీవల బి.కే.ఎస్ మెమెరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి యెగా పోటీలో గెలుపొందిన సెయింట్ జాన్స్ విద్యార్థినిని గురువారం ఆ పాఠశాలలో అభినందించారు. 3వ తరగతి చదువుతున్న ఏం.దేవాజ్ఞ 8వ కేటగిరిలో మొదటి స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ రూపనంద్ తెలిపారు. ఈ చిన్నారిని ఉపాధ్యాయలు సహ విద్యార్థులు అభినందించారు.

ఎంపిటిసి మాజీ సభ్యులు తాతబాబు మృతి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి ఎంపీటీసీ మాజీ సభ్యుడు, వైకాపా సీనియర్ నాయకుడు సియ్యాద్ర తాతబాబు (76) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. 1996-2001 మధ్య కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీటీసీ సభ్యునిగా గెలుపొందారు. అనంతరం వైకాపా ఏర్పడినప్పటి నుండి వైకాపాలో క్రియాశీలకంగా పని చేశారు. తాతబాబు మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, జడ్పిటిసి దొండ రాంబాబు తదితరులు భౌతికయానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.

మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏప్రిల్ నుంచి జూన్ నెల వరకు సముద్రంలో చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు చెల్లించాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలని సిపిఎం అచ్యుతాపురం కన్వీనర్ ఆర్ రాము డిమాండ్ చేశారు. పూడిమడక గ్రామంలో గురువారం మత్స్యకారులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు పదివేల రూపాయలు చొప్పున చెల్లించేదని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు 20 వేల రూపాయలు చొప్పున పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో వర్షాలు తుఫాన్లు కారణంగా మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లక ఆర్థికపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం మత్స్యకారులకు జీవనాధారానికి నిత్యవసర సరుకులు గాని లేదా వారికి చెల్లించాల్సిన వేటనిషేధ పరిహారం సొమ్మును వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పూడిమడక గ్రామ కార్యదర్శి చౌడిపల్లి అప్పారావు, సిపిఎం నాయకులు చేపల తాతయ్య కె.సోమునాయుడు, చేపల సత్తిబాబు, చౌడపల్లి బాలయ్య, గంగిరి దానయ్య, చింతకాయ మసెను తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న సిపిఎం నాయకులు, మత్స్యకారులు

ఎమ్మెల్యే దృష్టికి నాబ్ నిర్వాసితుల సమస్యలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : నాబ్ ఏర్పాటు ద్వారా ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని గురువారం ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దష్టికి నిర్వాసితులు కలిసి సమస్యలను వివరించారు. కొత్తపేట గ్రామ సర్పంచ్ వానపల్లి వెంకట అరుణ లత ఆధ్వర్యంలో నిర్వాసితులు అచ్యుతాపురంలో ఎమ్మెల్యే స్వగృహానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా కొత్తపేట గ్రామాన్ని ప్రభావిత గ్రామ కుటుంబాలుగా పరిగణించాలని తెలిపారు. గ్రామంలో పైడమ్మ ట్యాంకు దగ్గర ప్రభుత్వం వారు 1978లో దళితులకు ఇచ్చిన పట్టాలకు పరిహారం ఇప్పించాలని కోరారు. అమ్మవారికి సంబంధించిన సమస్యలను ఆయన దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.

పాఠశాలల పరిశీలన

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ముసిడిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ఎంపిడిఓ సిహెచ్ చంద్రశేఖరరావు పరిశీలించారు. స్థానిక సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో కలిసి గురువారం ఆయన పర్యటించారు. విద్యార్థులకు విద్యతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన నాణ్యతమైన ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం కేఎం పాలెం గ్రామంలో ఉన్న సెట్ సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి, వాటిని వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ పివిపి త్రినాథ్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-మునగపాక : గ్రామంలో పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపడుతున్నామని మూలపేట సర్పంచ్ బీశెట్టి గంగప్పలనాయుడు పేర్కొన్నారు. మండలంలోని మూలపేట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వీధిలైట్లు చెడిపోవడంతో వాటి స్థానంలో కొత్తలైట్లను అమరికను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో త్రాగు నీటి సౌకర్యంతో పాటుగా వర్షాల కారణంగా పెరిగిన దోమల వ్యాప్తిని అరికట్టేందుకు క్రిమిసంహారక మందులను పిచికారి చేయడం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం వంటి కార్యకలాపాలను పాలకవర్గం సహకారంతో ఎప్పటికప్పుడు చేపడుతున్నట్లు తెలిపారు.

శివాలయం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-సబ్బవరం : మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి సబ్బవరం మేజర్ పంచాయతీకి చెందిన గండి హనుమంతరావు రూ. 31,116 ఆర్థిక సహాయాన్ని గురువారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గండి హనుమంతరావుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దంగేటి నానిబాబు, దంగేటి ప్రకాశ్, గెడ్డం కష్ణ, బర్ల రమణ, కోరాడ శ్రీను, చింతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పింఛను ఇప్పించరూ..

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : ఏడాదికాలంగా పెన్షన్ కోసం ఎదురు చేస్తున్నానని, తనకు పింఛను ఇప్పించాలని బుచ్చియ్య పేట మండలం రాజాం గ్రామానికి చెందిన ఎన్నెంశెట్టి అప్పలనాయుడు గురువారం స్థానిక విలేకరులు ఎదుట వాపోయాడు. గత ఏడాది సెప్టెంబర్‌లో యలమంచిలిలో భవన నిర్మాణం పనికి వెళ్లగా కాంక్రెట్ మిక్సర్‌లో ఎడమ చెయ్యి పడడంతో చెయ్యిని కోల్పోయినట్లు చెప్పారు. సదరం సర్టిఫికెట్‌ను పొందిన అనంతరం వికలాంగ పెన్షన్ కొరకు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. నేటికీ పింఛను రాలేదని, ఏడాది కాలంగా పనులు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

రూ.10 లక్షల నిధులతో సిసి రోడ్డు

ప్రజాశక్తి-అనకాపల్లి : తుమ్మపాల గ్రామ పంచాయతీలో 14వ, 15వ వార్డుల్లో రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎంపీటీసీల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో తుమ్మపాల గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విల్లూరి సూర్యకుమారి, చంద్రశేఖర్, వార్డు మెంబర్లు కొయ్య జగదలక్ష్మి భాస్కర్, అంగులూరి సత్యనారాయణ, ఏతు పి.ఆర్.కుమార్ రాజు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ విగ్రహం పునాది దిమ్మ కుదింపు

పూర్తిగా తొలగించాలని కూటమి నేతల డిమాండ్

ప్రజాశక్తి - యలమంచిలి

యలమంచిలి బస్టాండ్ సమీపంలో రైల్వేస్టేషన్ రోడ్డులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసిన పునాది దిమ్మను గురువారం మున్సిపల్ అధికారులు నాలుగు అడుగుల మేర కుదించి తొలగించారు. ఆర్టీసీ బస్సులు లోపలకు వెళ్లే మార్గంలో ఈ విగ్రహం అడ్డంగా ఉందని పలుమార్లు ఆర్టీసీ అధికారులు మున్సిపాలిటీకి లేఖలు రాశారు. అయినా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోలేదు. ఎటువంటి అనుమతుల్లేకుండా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని నిర్మించారని, దానిని తొలగించాలని టిడిపి, జనసేన కూటమి నేతలు ఫిర్యాదు చేయడం, రోడ్ ఓవర్ బ్రిడ్జి పూర్తవ్వడంతో కాంప్లెక్స్‌లోకి అన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులు రావాలంటే విగ్రహం అడ్డంకిగా ఉందని ఆర్టీసీ అధికార్లు చెప్పడంతో మున్సిపల్ అధికార్లు ఈ చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీ పాలకవర్గం తీర్మానం చేయకుండా విగ్రహాన్ని ఎలా తొలగిస్తారన్న వైసిపి నేతల ప్రశ్నిస్తుండగా, అసలు విగ్రహం నిర్మాణానికి అనుమతులు ఏమున్నాయో చూపించాలని టిడిపి, జనసేన కూటమి నేతలు అడుగుతున్నారు.

వైఎస్ఆర్ విగ్రహాన్ని పూర్తిగా తొలగించాలని జనసేన, టిడిపి నాయకులు బొద్దపు శ్రీనివాసరావు, గొర్లె నానాజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ పోలీసుల ట్రాఫిక్ కంట్రోల్ నిమిత్తం పంచాయతీగా ఉన్న సమయంలో పంచాయతీరాజ్ శాఖ లక్షా 25వేల రూపాయలతో ఇక్కడ దిమ్మను నిర్మిస్తే, దీనిపై తరువాత రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఆర్ అండ్ బి, గ్రామ పంచాయతీ, ఆర్టీసీ అనుమతుల్లేకుండా అడ్డగోలుగా వైఎస్ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని వారు తెలిపారు.

అవగాహనతో ఎయిడ్స్ నివారణ సాధ్యం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్ తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉంటే దానిని నివారించవచ్చని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. సురక్షితమైన సెక్స్ ప్రాక్టీస్, సాధారణ జనాభా, యువతలో అవగాహన పెంపొందించడానికి, సామాజిక కళంకాన్ని తగ్గించడానికి, దిశ ద్వారా హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాప్తిని తగ్గించడానికి ఆరోగ్యకరమైన ఎంపికలను ప్రోత్సహించడానికి ఐఇసి ప్రచారం-2024 గోడపత్రికను కలెక్టరు కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలాజీ, సీఎస్‌ఓ ఏపీఎస్ఎసిఎస్ డాక్టర్ స్పందన, రామ చంద్ర, ఐసిటిఎస్, టిపిటిసి సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అరసం జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-అనకాపల్లి : అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యవర్గం స్థానిక శాఖవీధి గ్రంథాలయములో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి ప్రసాద్ సమక్షంలో గురువారం ప్రమాణ స్వీకారం చేసింది. ముందుగా ప్రముఖ రచయిత గరిమెళ్ల సత్యనారాయణ రచించిన 'కవితా స్రవంతి' పుస్తకాన్ని ఎఎంఎఎల్ కాలేజీ ప్రిన్సిపాల్ గెల్లా జయబాబు ఆవిష్కరించారు. అనంతరం అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీ నారాయణ, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి జి.ఎస్.చలం మాట్లాడుతూ అనకాపల్లి ఎంతో మంది ప్రముఖ కవులకు, కళాకారులకు నిలయమని, అటువంటి అనకాపల్లి జిల్లాలో నూతనంగా సంఘాన్ని ప్రారంభించడం శుభ పరిణామమని చెప్పారు. తెలుగు భాషా సంఘం అధ్యక్షులు కె.రామమోహనరావు మాట్లాడుతూ సమాజానికి మంచి నిర్దేశాన్ని అందించాలన్నారు. అరసం జిల్లా అధ్యక్షులు జీఎల్ఎన్.శాస్త్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ చైర్మన్‌గా బల్లా నాగభూషణం వ్యవహరించారు. ఈ కార్యక్రమములో అరసం జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు పి.ఆదికోటి, పి.కృష్ణంరాజు, బి నరసింహారావు, జివిఎన్‌కె సాయిబాబా, గంప శ్రీదేవి, డాక్టర్ జామి అప్పలరాజు, ప్రకాష్, వెంకటరమణమ్మ, హైమా, సరస్వతి, గ్రంథాలయ అధికారి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

84వ వార్డులో జోనల్ కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-అనకాపల్లి : ఇటీవల కురిసిన వర్షాల కారణంగా 84వ వార్డులో కాలువలు పూడిక పోయి రోడ్లపై వర్షపు నీరు ప్రవహించడంతో గురువారం జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, వార్డు ఇన్‌ఛార్జి నీల బాబు పర్యటించారు. కొత్తూరు నరసింహారావుపేట నుంచి కొప్పాక వరకు డ్రైనేజీ సిస్టమ్ లేకపోవడంతో రోడ్లపై నీరు నిల్వ ఉండిపోవడంతో జోనల్ కమిషనర్‌కు నీలబాబు తెలియజేశారు. దీంతో జోనల్ కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. అనంతరం జెడ్‌సి మాట్లాడుతూ తక్షణం ఈ సమస్యలపై ఈఈ, ఏఇ అంచనా వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాలాపు మోహన్, సిరసపల్లి సన్యాసిరావు, ఎస్ రాజు, జి.సురేష్, కసిరెడ్డి సత్యనారాయణ, సిహెచ్.దుర్గాప్రసాద్, వానపల్లి బాబురావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు చోట్ల విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి -కశింకోట

మండలంలోని నరసింగబిల్లి సబ్ స్టేషన్స్ పరిధిలోని 11 కెవి ఫీడర్స్ వర్క్, సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 2 వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఈఈ రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సింగ్‌బిల్లి, ఎన్‌జి.పాలెం, గొబ్బూరు, చింతలపాలెం, త్రిపురవానిపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినపాలెం, కొతపల్లి, ఏనుగు తుని, సోమవారం, చినఏనుగు తుని, గొల్లగుంట, జి.భీమవరం, అడ్డం, అచెర్ల, కొత్తఅచెర్ల, మాసయ్యపేట, గోకవానిపాలెం, బుచ్చియ్యపేట, గంటవానిపాలెం, జోగారావుపేట, పెరంటాలపాలెం, తాళ్లపాలెం, పరవాడపాలెం, ఉగ్గినపాలెం, కొత్తపల్లి, ఎఎస్ పేట, సోమవరం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కె.కోటపాడు : మండలంలోని ఎ కోడూరు, ఏ భీమవరం ఫీడర్లలో లైన్ మెయింటెనెన్స్, చెట్టు నరకడం వంటి పనులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏ కోడూరు, పొడుగుపాలెం, సింగన్నదొర పాలెం, సూరెడ్డిపాలెం, ఏ భీమవరం, దాలివలస, మర్రివలస, పాతవలస, సూదివలస, శృంగవరం, గొట్లాం గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం పేర్కొన్నారు.

దేవరాపల్లి : దేవరాపల్లి పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక విద్యుత్ శాఖ ఏఈ కర్రి శంకరరావు తెలిపారు. దేవరాపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని ఆనందపురం - దేవరాపల్లి 13 కేవీ లైన్ పనులు చేపడుతున్నామని, దీని కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు.

ప్రజలను గాలికొదిలేసిన ప్రతిపక్ష పార్టీ


ప్రజాశక్తి-అనకాపల్లి : ఒక రాజకీయ పార్టీగా ప్రజలకు అండగా ఉండవలసిన ప్రతిపక్ష పార్టీ, ప్రజలను గాలికి వదిలేసి ప్రభుత్వంపై బురద జల్లుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు మండిపడ్డారు. స్థానిక విలేకరులతో గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి నిజాయితీపరుడైతే విశ్వసనీయత ఉంటే రాష్ట్రంలో 36 మంది వైసిపి కార్యకర్తలు చనిపోయారని ప్రచారం చేస్తున్న దానిపై పేర్లు, చిరునామాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నందిగామ సురేష్‌ను గుంటూరు జైల్లో పరామర్శించడానికి వెళ్లిన సందర్భంగా బుడమేరు వరదల్లో 60 మంది చనిపోయారని దీనికి ప్రభుత్వం వైఫల్యమే కారణమని ఆరోపించిన ఈ వ్యాఖ్యలపై కూడా 60 మంది పేర్లు చిరునామాలు ఇవ్వాలని నాగ జగదీష్ కోరారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వారిని పట్టించుకోకుండా నెల్లూరు జైలు, గుంటూరు జైలు యాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ని రామకృష్ణ, పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : వరి సాగులో రైతులు యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చునని వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్‌రావు అన్నారు. మండలంలో గల దిబిడి, బుచ్చయ్యపేట, కందిపూడి గ్రామాల్లో వరి సాగులో ఆకు ముడత తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. ఆకు ముడత నివారణయాజమాన్య పద్ధతులను అవలంబించాలన్నారు. అధిక మోతాదులో క్రిమిసంహారక మందులను వినియోగించరాదని ఆయన సూచించారు.

రైతులు ఇకెవైసి కచ్చితంగా చేసుకోవాలి

ప్రజాశక్తి- నక్కపల్లి:రైతులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో గురువారం ఈకేవైసీ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఉమా ప్రసాద్ మాట్లాడుతూ, మండలంలో సుమారుగా 4537 ఎకరాలు వ్యవసాయ పంటలు, 14504 ఎకరాలు ఉద్యాన పంటలు సాగవుతున్నాయన్నారు. ఆయా గ్రామాల్లో జాయింట్ అజమాయిషీ ద్వారా గ్రామ రెవెన్యూ అధికారి,గ్రామ సర్వేయర్లు, రైతు సేవా కేంద్ర సిబ్బంది ఇ- పంట నమోదు చేస్తున్నారని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, రుణాలకు ఈ క్రాప్ సర్టిఫికెట్, పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్ వంటివి పొందాలంటే ఇ-పంట నమోదు చేసుకోవాలన్నారు.పంట నమోదు దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డ్ ,లేటెస్ట్ 1 బి ,బ్యాంక్ అకౌంట్ ,ఫోన్ నెంబర్ తీసుకురావాలన్నారు. వ్యవసాయ సహాయకులు రాకేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.



నమోదు చేస్తున్న సిబ్బంది



సన్మానిస్తున్న ఎంఈఓలు

ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని పెదబోదుగల్లం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చోడిశెట్టి సత్యనారాయణ ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు ను పొందారు. ఈ మేరకు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ,సత్యనారాయణ దంపతులను ఘనంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్ పాతిముస్సీషా, ఎంఈఓ లు కె నరేష్ ,వేమగిరి నూకరాజు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీపాద సత్యదేవ శర్మ, ప్రముఖ విద్యావేత్త ఎం.ఏ. రజాక్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయన అంకితభావంతో విధులు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు, ఎంపీటీసీ గొర్ల గోవిందు, మదీనావళి, బషీర్, నానాజీ, ఇమామ్ హుస్సేన్, పాఠశాల చైర్మన్ మహబూబ్ నిషా, కమిడి రమణ,బి.లక్ష్మణరావు,అల్లు నరసింహమూర్తి, ఈశ్వరరావు, యాదల శ్రీనివాస్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది


రక్తదానంపై అవగాహన

ప్రజాశక్తి -చీడికాడ:రక్తదానంతో ప్రాణదానం చేసిన వారమవుతామని సచివాలయం సిబ్బంది పేర్కొన్నారు చీడికాడ మండలం వరాహపురం గ్రామంలో గ్రామ సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామంలో రక్తదానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, రక్తదానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజబాబు, సిహెచ్ఓ రేవతి, ఏఎన్ఎం మౌనిక, ఆశ కార్యకర్తలు రుక్మిణి సత్యవతులు పాల్గొన్నారు.

చింతకాయల వరహాలదొరకు ఘన నివాళి

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తండ్రి చింతకాయల వరహాలదొర 51వ వర్ధంతి నర్సీపట్నంలో గురువారం నిర్వహించారు. ఈ మేరకు స్పీకర్ అయ్యన్నతో పాటు ఆయన సతీమణి పద్మావతి, కుటుంబ సభ్యులు అందరూ కలిసి వరహాలదొర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

అయ్యన్నపాత్రుడు తండ్రి చింతకాయల వరహాలదొర 51వ వర్ధంతి గురువారం బీసీ కాలనీలో వార్డు ఇన్చార్జ్ లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరహాలదొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ రాజకీయ పదవులు చేపట్టకపోయినా ప్రజాసేవలో ఆయనకు సాటివారే లేరని కొనియాడారు. కొత్త విగ్రహాన్ని త్వరలోనే ప్రతిష్ఠించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ యూత్, పీనారిపాలెం యూత్, అయ్యన్నపాత్రుడు అభిమాన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న అయ్యన్న కుటుంబ సభ్యులు



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

తాగునీటి బోర్ల నిర్మాణ పనులు

ప్రజాశక్తి -గొలుగొండ:గొలుగొండ గ్రామ పంచాయతీలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు సహకారంతో జిల్లా పరిషత్ నిధులతో రెండు చోట్ల బోర్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని సర్పంచ్ కొనపల్లి బుజ్జి తెలిపారు. గొలుగొండ శివారు శ్రీరాంపురంలో ఒక బోరు, గొలుగొండ కాపు వీధిలో మరొక బోరును నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చినపాప, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు గండేపల్లి రాము, పుల్లేటికుర్తి రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బిఎన్ రోడ్డు మరమ్మతు చేపట్టాలి

-నేడు రాస్తారోకో

ప్రజాశక్తి -కొత్తకోట:ప్రమాదాలకు నిలయంగా మారిన నర్సీపట్నం – చోడవరం (బిఎన్) రోడ్డుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని కొత్తకోట శ్రీ శాంతి ఆటో యూనియన్ అధ్యక్షులు బి.బుల్లిబాబు బుధవారం ఓ ప్రకటన లో డిమాండ్ చేశారు. ప్రతిరోజు చోడవరం నుంచి నర్సీపట్నం వరకు ఏదో ఒక చోట ఈ రహదారి లో మనుషుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందన్నారు. గత ప్రభుత్వం రోడ్డు అభివృద్ధి కి నిధులు మంజూరు చేసినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు జరగలేదని వాపోయారు. ప్రజలు ఎన్నో ఆశలు పెంచుకున్న ప్రస్తుత చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులు పూర్తయినప్పటికీ కనీసం రోడ్డుపై ఏర్పడిన గోతులను సైతం పూడ్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన ద్వారా ఈ రహదారిని అభివృద్ధి పరచుకోవాలని యూనియన్ సభ్యుల తీర్మానం మేరకు ఈనెల 13 శుక్రవారం కొత్తకోట హైస్కూల్ వద్ద భారీ స్థాయిలో రాస్తారోకో చేపట్టాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలక తీతంగా అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

బాక్సింగ్ రింగ్, ఇండోర్ హాలును నిర్మించాలి

-మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:నర్సీపట్నంలోనే బాక్సింగ్ రింగ్, ఇండోర్ హాలును నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ జిల్లా కలెక్టర్ను కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ, నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రజల అభీష్టం మేరకు, క్రీడాభివృద్ధికి వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా క్రీడాభివృద్ధి కమిటీ నిధులతో నర్సీపట్నం మున్సిపాలిటీ ఏరియా ఆసుపత్రి వద్ద బాక్సింగ్ ఇండోర్ హాల్ నిర్మాణం నిమిత్తం రూ.55లక్షల 39వేల 570 రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. 26.01.2024న టెండర్ నోటిఫికేషన్ జారీ చేసి పనులు ప్రారంభించారన్నారు. ఇటీవల జరిగిన జిల్లా క్రీడాభివృద్ధి కమిటీ సమావేశంలో నర్సీపట్నం నియోజకవర్గానికు చెందిన సదరు క్రీడా ప్రాజెక్టు లేకపోవడం, సదరు నిధులను వేరే నియోజకవర్గానికి కేటాయిస్తున్నట్లు తెలియవచ్చిందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం అనకాపల్లి జిల్లాలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, ఈ నియోజకవర్గం నుండి బాక్సింగ్, మార్షల్ ఆర్ట్స్ నందు ఎంతో మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వారి వారి ప్రతిభను చూపడం జరిగిందన్నారు.నర్సీపట్నం ప్రజల అభీష్టం మేరకు సదరు బాక్సింగ్ రింగ్, ఇండోర్ హాలును స్కేటింగ్ రింగ్ వద్ద నిర్మించడంపై ఏమైనా అభ్యంతరం ఉంటే నర్సీపట్నం మున్సిపాలిటీ వద్దనే మరో చోట అయినా నిర్మించాలని కోరారు. ఇక్కడ నిర్మించకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు.





పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

చలిసింగంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి -కొత్తకోట:కొత్తకోట పిహెచ్సి ఆధ్వర్యంలో చీమలపాడు శివారు కొండ పైన చలిసింగం గిరిజన గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిహెచ్సి వైద్యాధికారిణి రజని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్యశిబిరంలో గ్రామానికి చెందిన 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుత వాతావరణం కారణంగా ప్రతి ఒక్కరికి డెంగీ ఇతర రక్త పరీక్షలు నిర్వహణకు సంబంధించిన సామాగ్రిని సిద్ధం చేసి తీసుకు వెళ్లారు.ఉచితం గా మం దులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని రజని మాట్లాడుతూ, వర్షాలు పడుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, కాచి వాడపోసిన నీటిని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వరూప, నాయుడు, ఉషారాణి, లక్ష్మణమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారి రామారావు పాల్గొన్నారు...

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -కొత్తకోట:కొత్తకోటలో హెల్పింగ్ హెండ్స్ సేవా సంస్థ వార్షికోత్సవాన్ని గురువారం సభ్యులు నిర్వహించారు. మరో ఏడాది కి నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గంలో అధ్యక్షులు గా గట్రెడ్డి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా అమిరెడ్డి గణేష్, జువ్వాది రాజా, కార్యదర్శిగా గుమ్ముడు జగదీష్, సహాయ కార్యదర్శులుగా ఎలుసూరి అర్జున్, కోట బాబి ఇతర పాలక వర్గ సభ్యులుగా దుర్గా, అడ్డురి రవి, కొర్ర గణేష్ చిత్రాడ రాజు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు గుమ్ముడు ప్రకాష్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువకులు హెల్పింగ్ హెండ్స్ గ్రూప్ ఏర్పాటు చేసి ప్రతి నెల రావికమతం నుంచి నర్సీపట్నం వరకు ఉన్న సుమారు 250నుంచి 300మంది వరకు నిరుపేద వృద్ధులు, అనాథలకు సహాయం చేయడం గొప్ప విషయమని కొనియాడారు...



కేకును కట్ చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు



పూడికతీత పనులు చేయిస్తున్న అధికారులు

డ్రెయినేజీల్లో పూడికతీత పనులు

ప్రజాశక్తి -గొలుగొండ:మండలంలోని సిహెచ్. నాగాపురం గ్రామంలో డ్రైనేజ్ పూడికతీత పనులను ముమ్మరంగా చేపడుతున్నారు. ఈవోపిఆర్డి జీ.రమణి, పంచాయతీ కార్యదర్శి వై.శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రఘురామ చంద్రరావులు పనులు చేయిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో ప్రజలు రోగాల బారిన పడకూడదనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -చీడికాడ:కరెంటు వైర్లపై చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా ఈనెల 13న శుక్రవారం విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్రావు తెలిపారు. చీడికాడ మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్తు వైర్లపై వేలాడుతున్న చెట్ల కొమ్మలను తొలగించుటకు చీడికాడ ఫీడర్‌లోని చుక్కపల్లి, చెట్టుపల్లి, నీలంపేట గ్రామాలలో ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

ఉత్సాహంగా వినాయక నిమజ్జనం

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలోని పలు గ్రామాలలో వినా యక నిమజ్జనం వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల కాలనీవాసులు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం..

దేశానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు



అనకాపల్లిలో నివాళి అర్పిస్తున్న లోకనాథం, నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల గురువారం పలుచోట్ల సంతాప సభలు నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విశాఖ కలెక్టరేట్ : సీతారాం ఏచూరి మరణం వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులకు తీరనిలోటని ఏచూరి సంతాప సభలో వక్తలు కొనియాడారు. సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన జగదాంబ వద్ద జిల్లా కార్యాలయంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సీనియర్ నాయకులు ఎ.అజశర్మ, ఎస్.సుధాకర్, కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, బి.పద్మ, బి.ఈశ్వరమ్మ, బి.జగన్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సోవియట్ యూనియన్ కూలిపోయిన సమయంలో మద్రాసులో పార్టీ అఖిల భారత మహాసభ జరిగిందన్నారు. ఈ మహాసభలో కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ వ్యవహారాల బాధ్యతను సీతారాం ఏచూరికి అప్పగించిందన్నారు. పార్టీ మొదటితరం నాయకులతో కలిసి పనిచేసిన నాయకుడు సీతారాం ఏచూరి అని తెలిపారు. మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతాన్ని భారతదేశానికి అన్వయించి పార్టీ నిర్మాణాన్ని, కార్మిక, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని చెప్పారు. ఏచూరి విద్యార్థి దశలో రాజకీయ ప్రస్థానం ప్రారంభమై అఖిలభారత స్థాయిలో పొలిట్ బ్యూరో సభ్యులుగానూ, 2015 విశాఖలో జరిగిన 21వ అఖిల భారత పార్టీ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై 2018, 2022లో జరిగిన 22, 23వ మహాసభల్లో కూడా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఏచూరి ఆంధ్ర రాష్ట్రం కాకినాడ ప్రాంత వాసి అయినా, మద్రాసులో ఆయన చదువు ప్రారంభించి ఢిల్లీలోనే స్థిరపడ్డారన్నారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఉద్యమం ముందుకు సాగేందుకు తగిన సూచనలు ఇవ్వడమే కాకుండా దేశవ్యాప్తంగా స్టీల్ ఉద్యమానికి మద్దతును కూడగట్టారని తెలిపారు. గతేడాది సెప్టెంబరు ఉత్తరాంధ్ర జిల్లాలు పార్టీ బైక్‌యాత్ర నిర్వహించి స్టీల్‌ప్లాంట్ వద్ద బహిరంగ సభ జరిగితే ప్రధాన వక్తగా పాల్గొన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు, ఎం.సుబ్బారావు, రాజు, నాయుడు, నాయకులు పీతల అప్పారావు, పివి.రమణ, జి.పోలేశ్వరరావు, దండు నాగేశ్వరరావు, జి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు, కార్మిక వర్గానికి తీరని లోటు : ఆర్‌కెఎస్‌వి.కుమార్

విశాఖ కలెక్టరేట్ : సీతారాం ఏచూరి మరణం పేద ప్రజలకు, కార్మిక వర్గానికి తీరని లోటు అని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ పేర్కొన్నారు. సీతారాం ఏచూరీ మృతికి సిఐటియు విశాఖ విశాఖ జిల్లా కమిటీ తరుపున సంతాపం ప్రకటించారు. విశాఖపట్నంతో సీతారాం ఏచూరికి ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి చివరి వరకు పేద ప్రజలు, కష్టజీవుల కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్‌ను రక్షణ రంగంలో విలీనం చేయడం, బిహెచ్‌పివిని బిహెచ్ఇఎల్‌లో విలీనం చేయడంలో ఆయన పాత్ర చాలా కీలకమైందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పోరాడుతాం అని పేర్కొన్నారు.

సిపిఐ సంతాపం



మధురవాడలో...

విశాఖ కలెక్టరేట్ : రాజకీయాల్లో అత్యంత గౌరవప్రదమైన నాయకుడు సీతారాం ఏచూరి అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర సమితి సభ్యుడు సిహెచ్ రాఘవేంద్రరావు, జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా గుర్తింపు తెచ్చుకున్న నేత ఏచూరి అని తెలిపారు.

ప్రశ్నించే గొంతుక మూగబోయింది : పల్లా

గొప్ప కమ్యూనిస్టు పోరాట యోధుడు సీతారాం ఏచూరి అస్తమయంతో తెలుగు ప్రాంతం నుంచి ఎదిగిన ప్రశ్నించే ఒక మంచి గొంతుక మూగబోయినట్లు అయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. సీతారాం ఏచూరి అస్తమయంతో విద్యార్థి దశ నుంచి ఎదిగిన విద్యాధికుడు, పార్లమెంటేరియన్‌ను దేశం కోల్పోయిందని సంతాపం ప్రకటించారు. ప్రజల గొంతుకగా ప్రభుత్వాలను నిలదీసి పార్లమెంట్‌లోనూ, బయట కూడా ప్రజావాణిగా ఆయన మెలిగారని కొనియాడారు. సమకాలీన రాజకీయాల్లో సీతారాం ఏచూరి తనదైన ముద్రవేశారని చెప్పారు.

నిఖార్సయిన కమ్యూనిస్టు: సీతం రాజు సుధాకర్

ప్రజా సమస్యలపై పోరాడే తెగువ, నిఖార్సయిన విధానం కలిగిన కమ్యూనిస్టు యోధుడ్ని భారతదేశం కోల్పోయిందని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా నాయకులు, మీడియా ఇన్చార్జి సీతంరాజు సుధాకర్ ప్రజాశక్తికి గురువారం సాయంత్రం ఫోన్ చేసి నివాళులర్పించారు. ఏచూరి తమ కాకినాడకు చెందిన వారే కావడం గొప్ప విషయమన్నారు.

ఉక్కునగరం :సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీవ్రమైన లోటని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కోకన్వీనర్ జె.అయోధ్యరాం అన్నారు. గతేడాది అక్టోబర్ 5న స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం జంక్షన్‌లో జరిగిన భారీ బహిరంగసభకు హాజరై, ఉక్కు ఉద్యమాన్ని, దాన్ని స్ఫూర్తిని కొనియాడుతూ, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాటంలో తానున్నానని భరోసానిచ్చారన్నారు.



బీమిలిలో...

ప్రజాశక్తి సిబ్బంది ఘననివాళి

గాజువాక : బహుభాషా కోవిదుడు సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకే కాకుండా భారత దేశానికే తీరనిలోటని ప్రజాశక్తి దినపత్రిక జనరల్ మేనేజర్ ఎం వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఆటోనగర్‌లోని ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో సీతారాం ఏచూరి మృతికి సంతాపసభ నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ఢిల్లీ జెఎన్‌యు వామపక్ష విద్యార్థిసంఘం పటిష్టతకు పునాదులు వేసిన ఘనత ఏచూరిదేనన్నారు. సీతారాంతో తనకున్న జ్ఞాపకాలను గుర్తు చేశారు. ప్రింటింగ్ ఇన్‌ఛార్జి వై.సత్యనారాయణ మాట్లాడుతూ, తనకున్న బహుభాషా నైపుణ్యంతో విదేశీ వ్యవహారాలతో పార్టీకి, దేశానికి ఎంతో సేవ చేసిన ఏచూరి మరణం తీరనిలోటన్నారు. ఆర్‌కె.నాయుడు సమన్వయంతో నిర్వహించిన సంతాపసభలో ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి ఏచూరి లేనిలోటు తీర్చలేనిది

వ్యక్తిగతంగా తానెంతో అభిమానించే సీతారాం ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలని, ఆయన మరణం సిపిఎంకే కాకుండా దేశానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు టి శ్రీరామ్మూర్తి తెలిపారు. ఏచూరి మృతికి సంతాపం తెలిపారు.

భెల్ సిఐటియు ఘననివాళి

గాజువాక : సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి, సీతారాం ఏచూరి మరణానికి భెల్ సిఐటియు ప్రగాఢ సంతాపం ప్రకటించింది. ఈ సందర్భంగా జిటిపి ప్రకాష్ మాట్లాడుతూ, యుపిఎ-1 ప్రభుత్వహయాంలో ఆర్థికసంక్షోభంలో చిక్కుకున్న బిహెచ్‌పివిని అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ఆర్థికమంత్రి చిదంబరం దృష్టికి తీసుకెళ్లి భెల్‌లో విలీనం చేయడంలో సీతారాం ఏచూరి విశేషకృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఎస్ జగన్నాథరావు, కె విజయ్‌కుమార్, కె.నారపరెడ్డి, ఎస్ అప్పారావు, జి రాంబాబు, ఆర్ జనార్థనరావు, పి శివరాం, జి అచ్చన్నాయుడు పాల్గొన్నారు.

తగరపువలస : స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద గురువారం సాయంత్రం నిర్వహించిన సంతాప సభలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఏచూరి అశయ సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని పార్టీ భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం, సిఐటియునాయకులు రవ్వ నరసింగరావు, ఎస్ అప్పలనాయుడు, నీలాతి రాము, పి పెంటరాజు, రామకృష్ణ, చిన్నారావు, పిఎన్ఎం కళాకారులు పంపాన సూర్య నారాయణ పాల్గొన్నారు. సిపిఐ నాయకులు ఎం వీర్రాజు సంతాపం తెలిపారు.

ఆనందపురం: సీతారాం ఏచూరి మృతికి సంతాప సూచకంగా వేములవలస కూడలిలో రమాబాయి అంబేద్కర్ కళాసీల సంక్షేమ సంఘం ముఠా కార్మికులు సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ముఠా కార్మికుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఉప్పాడ శివశంకర్, వైస్ ప్రెసిడెంట్ ఐయితే బంగారునాయుడు, సభ్యులు ఉప్పాడ అప్పన్న, మన్యాల సన్యాసి, బోరా త్రినాథ్, సిపిఎం సానుభూతిపరులు బసవయ్య, గంగాధర్, కె.సాయి, శివప్రసాద్ పాల్గొన్నారు

మధురవాడ: కొమ్మాదిలోని సిఐటియు కార్యాలయంలో మధురవాడ జోన్ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సిఐటియు, సిపిఎం నాయకులు డి అప్పలరాజు, పి.రాజ్‌కుమార్, బి భారతి, ఎ.గురుమూర్తి రెడ్డి, ఎస్ పైడితల్లి, కె.సుజాత, రామప్పడు పాల్గొన్నారు.

ఏచూరి మృతికి ముత్తంశెట్టి సంతాపం

భీమునిపట్నం : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మంచి మిత్రుడ్ని కోల్పోయినట్లు ముత్తంశెట్టి అవేదన వ్యక్తం చేశారు.

సీతమ్మధార : వ్యక్తిగతంగా తనకు అత్యంత సన్నిహితుడు సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకే కాక, దేశానికి తీరని నష్టమని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ తెలిపారు. ఢిల్లీ ఎయిమ్స్‌లో 20 రోజుల క్రితం కలిసి పరామర్శించానని, ఇంతలోనే ఆయన మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నక్కపల్లి:మండలంలోని రాజయ్య పేటలో సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎం.అప్పలరాజు మాట్లాడుతూ, ఏచూరి కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర వేసుకున్నారని, విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారన్నారు. ఆయన ఆశయ సాధన కు కృషి చేస్తామన్నారు. నివాళులు అర్పించిన వారిలో సత్యనారాయణ, మహేష్ బాబు, కె.కాశీ, బి.అప్పలరాజు, ఎం.బైరాగిరాజు, ఎం.బాపూజీ, కె.భూలోక , అంజి, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ :స్థానిక బాలురు వసతి గృహంలో గురువారం సాయంత్రం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ గీతాకృష్ణ మాట్లాడుతూ, సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచే ఎన్నో పోరాటాలు చేస్తూ విజయాలను సాధించారని తెలిపారు. విద్యార్థి ఉద్యమాన్ని తీసుకెళ్లడానికి అత్యధిక కృషి చేసిన వ్యక్తుల్లో సీతారాం ఏచూరి ఒకరని అన్నారు. రాజ్యసభ ఎంపీగా ఆయన ప్రజల సమస్యలే తమ సమస్యలు అనుకొని పార్లమెంట్ సభల్లో గొంతెత్తి వినిపించారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ జనార్ధన్ , డివిజన్ సభ్యులు దుర్గ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విశాఖలో నివాళులరిస్తున్న జగ్గునాయుడు, గంగారావు, అజశర్మ

అనకాపల్లి:సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి దేశానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. సీతారాం ఏచూరి సంతాప సభ గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం అనకాపల్లి మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఏచూరి చిత్ర పటానికి కె.లోకనాథం, కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె.లోకనాథం మాట్లాడుతూ ఏచూరి మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారన్నారు. మతతత్వం, నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఏచూరి క్రమం తప్పకుండా పార్లమెంటులో జోక్యం చేసుకున్నారు. విశాఖ జిల్లాలో ఉన్న ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా రాజ్యసభలో లేవనెత్తడమే కాకుండా వాటిని ప్రభుత్వరంగంలోనే కొనసాగేందుకు విశేషమై కృషి చేశారని గుర్తు చేశారు. సిపిఎం, వామపక్ష పార్టీలకు, భారత రాజకీయాలకు సీతారాం మార్గదర్శకంగా వ్యవహరించారు. దేశం, ప్రజలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో సీతారాం లేకపోవడం దేశానికి తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయడమే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, వివి.శ్రీనివాసరావు, అల్లు రాజు, నాయకులు బి.ఉమామహేశ్వరావు, కె.ఈశ్వరరావు, పి.శ్రీనివాసరావు, తేల్లయ్యబాబు, నాగేశ్వరరావు, సుజాత, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోటలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ కసింకోట మండలం నాయకులు దాకారపు శ్రీనివాసరావు, డి.డి. వరలక్ష్మి, ఆర్.అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : సీతారాం ఏచూరి మృతి పట్ల అచ్యుతాపురంలో సిపిఎం, టిడిపి, జనసేన పార్టీలు, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక రైతు సంఘాల ప్రతినిధులు తీవ్ర సంతాపం తెలియజేశారు. ఏచూరి మృతి దేశానికి తీరని లోటుగా భావించారు.



నివాళి అర్పిస్తున్న ప్రజాశక్తి సిబ్బంది